## విషహారం తిని మృతి చెందిన భవానీ కుటుంబానికి 10లక్షలు

### కలెక్టర్ చేతుల మీదుగా చెక్ అందజేత

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 23**

విషహారం తిని మృతి చెందిన డౌనూరు పంచాయతీ రెళ్లలపాలెం కు చెందిన గెమ్మెల భవానీ కుటుంబానికి ప్రభుత్వం 10లక్షలు రూపాయలు సహాయం అందించింది. ఈ మేరకు మృతి చెందిన భవానీ తండ్రి గేమ్మిలి సత్యారావు కు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ నెల 20న కైలాసపట్నం లో ఉన్న పరిశుద్ధాత్మ ఆరాధన అనే మత సంస్థ ఆధ్వర్యంలో నడిచే హాస్టల్ లో విషహారం తిని ముగ్గురు చిన్నారులు మృతి చెందిన సంగతి తెలిసిందే. వీరిలో కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ రెళ్లలపాలెం కు చెందిన గెమ్మెల భవానీ మృతి చెందిన వారిలో ఒక భాధితరాలు. దింతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన 10లక్షల చెక్ ను




జిల్లాకలెక్టర్ భవానీ తండ్రి కి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో వి ఆర్ ఓ సుజాత, సెక్రటరీ సింహాచలం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో మరో ప్రమాదం

- సినర్జిన్ ఫార్మాలో లీకైన రియాక్టర్.
- నలుగురికి తీవ్ర గాయాలు.
- ఒకరు పరిస్థితి విషమం.
- ఘటనపై ఆరా తీసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.
- బాధితులను పరామర్శించిన హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల.
- ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించిన కలెక్టర్ విజయకృష్ణ.














**పరవాడ(పెన్ పవర్) ఆగస్టు 23**

అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదం మరవకముందే శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లోని సినర్జిన్ యాక్టివ్ ఇన్. గ్రేడియట్స్ ఫార్మ కంపెనీలో రియాక్టర్ లీకైన ఘటనలో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఒక కార్మికుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీలో అసలు ఏం జరుగుతుంది అనే దానిపై ఆందోళన వ్యక్తం చేశారు. సెనర్జన్ ఘటనపై జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించేందకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోంమంత్రి, ఇతర ఉన్నతాధికారులను వెంటనే బాధితుల వద్దకు వెళ్లాలని ఆదేశించారు. ప్రమాదంలో నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలు కాగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. గాయపడిన నలుగురు కార్మికులు జార్ఖండ్ వాసులుగా గుర్తించారు. ఘటన, బాధితులకు అందుతున్న సాయంపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం పంపాలని అధికారులను సిఎం ఆదేశించారు. సినర్జిన్ యాక్టివ్ ఇన్ గ్రేడియంట్స్ సంస్థలో జరిగిన ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు.ఆమె బాధితులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించేందకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.రాష్ట్ర హోం మంత్రితో పాటు విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అనకాపల్లి జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి పాల్గొన్నారు. కాగా ప్రమాదం జరిగిన కంపెనీని ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, కలెక్టర్ విజయ కృష్ణ సందర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున రియాక్టర్ లో రసాయనాలను మిక్సింగ్ చేస్తున్న సమయంలో రియాక్టర్ వాల్వు లీక్ అవ్వడంతో ఈ ప్రమాద సంభవించిందని యాజమాన్య ప్రతినిధులు వివరించారు. ఈ ప్రమాదంలో ఝార్ఖండ్ కు చెందిన రొయ అర్జీ,లాల్ సింగ్, ఓబోన్ కెహు, విజయనగరం ప్రాంతానికి చెందిన సూర్యనారాయణ గాయపడినట్లు తెలిపారు. వీరిని నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అదిస్తున్నట్లు తెలిపారు. యాజమాన్య నిర్లక్ష్య వైఖరిపైన, కంపెనీ యాజమాన్యం అనుసరిస్తున్న భద్రత ప్రమాణాల పైన ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఫార్మా కంపెనీ భద్రత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ సీఎం రమేష్ కోరారు. లేనిపక్షంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీలను సీజ్ చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాధితులను పరామర్శించి, వైద్యం అందిస్తున్న తీరును ఎప్పటికప్పుడు నివేదిస్తున్నట్లు తెలిపారు.

### అక్రమ బినామీ నిర్మాణం పై

# అధికారుల పాత్ర

**పంచాయతీ అధికారుల అండదండలతో బౌహుల అంతస్తులు నిర్మాణం**



**అరకులోయ పెన్ పవర్ 23**

అరకులోయ మండల కేంద్రం పెద్దలబుడు పంచాయితీ సాయి కాన్వెంట్ పాఠశాల ఎదురుగా దర్జాగా పంచాయితీ అనుమతిలేని అక్రమ బినామీ నిర్మాణాలపై పెదలబుడు పంచాయతీ అధికారుల పాత్ర ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారుల అండదండలతో బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారని పంచాయతీ అధికారుల అండదండలతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కాసులకు కక్కుర్తిపడి అక్రమ అనుమతి లేని భవనాలకు పంచాయతీ అధికారులు వత్తాసు పలుకుతున్నారని విశ్వాసానీయ సమాచారం,ప్రభుత్వ అనుమతిలేని బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్న, పెద్దలబ్బుడు పంచాయితీ అధికారులు (ఈవో) మత్తు నిద్రలో ఉన్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు, 4 నాలుగవ బహుళ అంతస్తులు నిర్మాణానికి, ఎటువంటి పంచాయతీ అనుమతి లేదని పలువురు ఆరోపిస్తున్నారు, నూతన భవనం నిర్మాణానికి, పీసా కమిటీ తీర్మానం, పంచాయతీ అప్రూవల్, ఎన్ఓసి, ఎల్పిసి, బిల్డింగ్ ప్లాన్, ఇల్లు పన్ను రసీదులు, పంచాయితీ అనుమతి పత్రాలు ఉండాలి, బహుళ అంతస్తులకు తప్పనిసరి పంచాయితీ రెవెన్యూ అనుమతి తీసుకోవాలి, అయితే ప్రభుత్వం అనుమతులకు ధిక్కరిస్తూ గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న పంచాయతీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తూ కాసులకు కక్కుర్తి పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, ప్రభుత్వ అనుమతులు లేని బహుళ అంతస్తులను పరిశీలించి తక్షణమే నూతన నిర్మాణం పనులు నిలిపివేయాలని పలువురు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు, లేనియెడల జిల్లా జిల్లా కలెక్టర్కు, జిల్లా పంచాయతీ అధికారులను ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# బ్లాస్ట్ తర్వాత సహాయ పనుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం

### ప్రభుత్వం బాధితులకు పరిహారం ఇవ్వక పోతే నేనే వచ్చి ధర్నా చేస్తా

### మాజీ సీ.ఎం వై.యస్ జగన్ ధ్వజం

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 23**







అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసన్షియా ఫార్మా కంపెనీలో బ్లాస్ట్‌లో గాయపడి, అనకాపల్లి ఉషా ప్రైమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన మాజీ సీ ఎంవైయస్ జగన్, ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు.ఫార్మా కంపెనీ బ్లాస్ట్ ఘటనపై లోతైన దర్యాప్తు చేయాలిఇకనైనా పరిశ్రమల్లో సేఫ్టీ మెజర్స్ పై పక్కాగా దృష్టి పెట్టాలి,భవిష్యత్తులో ఇలా ప్రమాదాలు జరగకుండా చూడాలి,అందుకు ప్రొటోకాల్‌ను పకడ్బందీగా అమలు చేయాలి,:మాజీ సీ.ఎం. వైయస్ జగన్ డిమాండ్,ఈ బ్లాస్ట్‌పై ప్రభుత్వం పెద్దగా స్పందించడం లేదు,అందుకే సహాయ చర్యల్లోనూ శ్రద్ధ చూపడం లేదు,అదే ప్రభుత్వ స్పష్టమైన ఉద్దేశంగా కనిపిస్తోంది,బ్లాస్ట్ తర్వాత అంబులెన్సులనూ మొబిలైజ్ చేయలేదు. కంపెనీ బస్సుల్లోనే బాధితులను ఆస్పత్రికి తరలించారు వై.యస్.జగన్ స్పష్టీకరణ మా ప్రభుత్వ హయాంలో ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంచాలా వేగంగా స్పందించాం. గంటలోపే కలెక్టర్ వెళ్లారు,24 గంటల్లో కోటి రూపాయల పరిహారం ఇచ్చాం,గతంలో ఎవరూ అంత మొత్తం సహాయం చేయలేదు,అది కూడా అంత వేగంగా ఎవ్వరూ ఇవ్వలేదు,ప్రెస్‌మీట్ లో గుర్తు చేసిన వై.యస్ జగన్ ప్రభుత్వ స్పందన లేదు. అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా కంపెనీలో బ్లాస్ట్ తర్వాత ప్రభుత్వ స్పందన ఏ మాత్రం సక్రమం గా లేదు. ఘటనపై స్పందించకూడదు అన్న తాపత్రయం ప్రభుత్వంలో కనిపించింది. 17 మంది చనిపోయిన దుర్ఘటనపై ఆరోజు సా.4 గం.కు మీడియాతో మాట్లాడిన హోం మంత్రి సహాయక చర్యల పర్యవేక్షణకు తాను ఘటనా స్థలానికి వెళ్తున్నట్లు చెప్పలేదు. మరో గంటకు మీడియాతో మాట్లాడిన కార్మిక శాఖ మంత్రికి కనీస సమాచారం లేదు. ప్రమాదం జరిగిన తర్వాత ఘటనా స్థలానికి కలెక్టర్ ఎప్పుడు వెళ్లారు? అధికారులు ఎప్పుడు వెళ్లారు? కమిషనర్ ఎప్పుడు వెళ్లారన్నది గమనిస్తే చాలా బాధ కలిగిస్తుంది. అంత తీవ్రస్థాయిలో ప్రమాదం జరిగినా తగిన సంఖ్యలో అంబులె న్సులు మొబిలైజ్ చేయక పోవడంతో కంపెనీ బస్సుల్లోనే బాధితులను ఆస్పత్రులకు తరలిం చారు.అదే ఆనాడు చూస్తే తమ ప్రభుత్వ హయాంలో, కోవిడ్ సంక్షోభ సమయంలో, 2020 మే నెలలో విశాఖలో ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన జరిగినప్పుడు ఎలా స్పందించామో.. తేడా మీరే చూడండి.ఆ ఘటన తెల్లవారు జామున 3.40 గం.కు జరిగితే ఉ.5 గం.కల్లా కలెక్టర్, కమిషనర్ సంఘటనా స్థలానికి వెళ్లారు. అప్పటికే పెద్దసంఖ్యలో అంబులెన్సులు మొహరించి, ప్రతి బాధితుడికి తోడుగా నిల్చాం. ఉ.6 గం.కల్లా సీనియర్ నాయకులంతా ఘటనా స్థలానికి వెళ్లి, సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిం చారు. అదే రోజు ఉ.11 గం.కల్లా నేను స్వయం గా అక్కడికి చేరుకుని బాధితులను పరామర్శిం చాను. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఘటన తర్వాత కేవలం 24 గంటల్లోనే ఏకంగా కోటి రూపాయల పరిహారం అందించాం. అలా రూ.30 కోట్లు అందించి బాధితులకు తోడుగా నిలబడ్డాం. మరోవైపు అస్వస్థతకు గురైన వారందరినీ తక్షణమే ఆస్పత్రిలో చేర్చాం. మూడు రోజులు ఆస్పత్రిలో ఉన్న వారికి రూ.10 లక్షలు, ఆస్పత్రుల్లో చేరిన వారికి రూ.3 లక్షల పరిహారం అందించడంతో పాటు, స్వల్ప చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన వారందరికీ రూ.25 వేలు ఇచ్చాం. ప్రమాదం జరిగిన కంపెనీ చుట్టూ ఉన్న 5 గ్రామాల్లో 15 వేల మందికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేసి, వారికి తోడుగా నిలబడ్డాం. బాధితులు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఎలా స్పందించాలన్న దానికి ఇవన్నీ ఉదాహరణలు. తేడా గమనించమని కోరుతున్నాను.చంద్రబాబు. పరనింద అచ్యుతాపురం సెజ్ బ్లాస్ట్ తర్వాత, ఇక్కడికి వచ్చిన సీఎం చంద్రబాబు, గత మా ప్రభుత్వంపై నిందలు మోపి, సమస్య నుంచి ప్రజల దృషి మళ్లించే ప్రయత్నం చేశారు. మరి అంతకు ముందు 2014%--%19 మ=ధ్య చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు జరగలేదా? జరిగాయి. దుర్ఘటనలు ఎప్పుడైనా, ఎవరి హయాంలో అయినా జరగొచ్చు. కానీ, ఆ ఘటన తర్వాత ప్రభుత్వం ఎలా స్పందించింది అనేది ముఖ్యం. బాధితుల పట్ల సానుభూతి చూపాలి. ఘటనకు బా=ధ్యత తీసుకోవాలి. ఆరోజు, ఆ రెండూ మా ప్రభుత్వం చేసింది. సెక్యూరిటీ ప్రొటోకాల్ ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజ్ తర్వాత, ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైలెవెల్ కమిటీ వేసి ఫ్యాక్టరీ సెక్యూరిటీ, పొల్యూషన్ కంట్రోల్.. రెండూ క్రోడీకరించి, కంపెనీల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్‌పై నివేదిక కోరాం. ఆ కమిటీ నివేదిక మేరకు, కంపెనీల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్ధారిస్తూ.. అదే ఏడాది ఆగస్టులో జీవో జారీ చేశాం. దాని ప్రకారం అన్ని రెగ్యులేషన్స్ వేర్వేరు లోకేషన్లలో కాకుండా.. అన్నీ క్రోడీకరించి, ఒకే చోటుకు తీసుకొచ్చాం. ఇంకా దాంట్లో ముఖ్యమైంది.. ప్రతి కంపెనీ కూడా సెల్ఫ్ కంప్లెయిన్స్ రిపోర్ట్ ఇవ్వాలి. ఒకవేళ ఆ నైపుణ్యం కంపెనీకి లేకపోతే.. అందుకోసం అక్రిడేటెడ్ థర్డ్ పార్టీ ఏజెన్సీని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ సెక్యూరిటీ ప్రొటోకాల్ ఇప్పుడూ అమల్లో ఉంది. దాన్ని ఈ ప్రభుత్వం మానిటర్ చేసి ఉంటే, ఇలాంటి ఘటనలకు తావుండేది కాదు.పాలనపై దృష్టి లేదు దురదృష్టవశాత్తూ ఈ ప్రభుత్వానికి పరిపాలనపై దృష్టి లేదు. ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, సూపర్ టెన్ పేరుతో ఇచ్చిన హామీల అమలుపైనా చిత్తశుద్ధి లేదు. వారి ధ్యాస అంతా రెడ్‌బుక్ పరిపాలనపైనే. ఎక్కడికక్కడ రెడ్‌బుక్ తెరవడం,ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవ డం కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం. అదే రెండున్నర నెలల నుంచి ఈ ప్రభుత్వ పాలన.అవన్నీ కాకుండా, ఈ ప్రభుత్వం పరిశ్రమల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్‌పై దృష్టి పెట్టి ఉంటే, ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావు. ఇలా కార్మికులు బలయ్యే వారు కారు.అదే మీ జగన్ ఉండి ఉంటే.,అదే ఈరోజు మీ జగన్ సీఎంగా ఉండి ఉంటే.. స్కూళ్లు బాగుపడి ఉండేవి. ఇంగ్లిషు మీడియం, టోఫెల్ తీసి ఉండేవాళ్లు కాదు. నాడు%--%నేడు కార్యక్రమాలు కొనసాగేవి. గోరుముద్ద కార్యక్రమం బాగా జరుగుతూ ఉండేది. ఇంకా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రు లకు బిల్లులు రావడం లేదు. దీంతో రోగులకు పథకంలో చికిత్స అందడం లేదు. అయినా పట్టించుకునే నాధుడు లేడు. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్, గతంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి మూడు నెలలకొకమారు విద్యాదీవెన కింద తల్లుల ఖాతాల్లో జమ అయ్యేది. ఈరోజు రెండు త్రైమాసికాలు అయిపోయాయి. మూడో త్రైమాసికం కూడా పూర్తి కావస్తోంది. అయినా ఇప్పటికీ పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వలేదు. అవి ఇస్తారో లేదో కూడా తెలియడం లేదు. దీంతో పిల్లలు ఫీజులు కట్టాల్సిందే అని కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్స్ కూడా ఇవ్వబోమని వారు పిల్లల మీద ఒత్తిడి చేస్తున్నారు. అయినా పట్టించుకునే పరిస్థితి లేదు. వ్యవసాయం ముమ్మరంగా సాగుతోంది. రైతులందరికీ పెట్టుబడి సహాయం కింద రూ.20 వేలు ఇస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆ పెట్టుబడి సహాయం ఏమైందని రైతులు అడుగుతు న్నారు. గతంలో పెట్టుబడి సహాయం కింద కనీసం రూ.13,500 వచ్చేదని వారు గుర్తు చేస్తున్నారు.ఇంకా, గతంలో ఉచితంగా పంటల బీమా వచ్చేది. ఖరీఫ్ సీజన్‌లో అది రావాలంటే ఏటా ఏప్రిల్, మేలో ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాలి. మే నెలలో ప్రభుత్వం కడితే కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తుంది. జూన్‌లో ఇన్సూరెన్స్ వస్తుంది. ఆ ప్రక్రియను పూర్తిగా నాశనం చేశారు. ఉచిత పంటల బీమా గాలికిపోయింది. ఈ%--%క్రాప్ పోయింది. రైతులు ఎరువులు, విత్తనాల కోసం క్యూలైన్లో నిల్చోవాల్సిన పరిస్థితులు మరలా వచ్చాయి. ఇంటి వద్దకే పెన్షన్, రేషన్ వచ్చే పరిస్థితి పోయింది. మరలా ప్రతి వ్యవస్థలో అవినీతి, వివక్ష పెరిగిపోయింది. తెలుగుదేశం నాయకులు చుట్టూ తిరిగితే తప్ప పథకాలు రావన్న మెసేజ్ ఇస్తున్నారు.ఏం జరుగుతోంది,ప్రజలకు ఇవన్నీ అందడం లేదు. కానీ ఈ రెండున్నర నెలలుగా ఏం జరుగుతోంది అని చూస్తే.. యథేచ్ఛగా హత్యలు, హత్యాయత్నాలు, దాడులు, ఆస్తుల విధ్వంసం.. మా పార్టీ వారిపై కక్ష తీర్చుకోవడం. ఇదే జరుగుతోంది.పునరావృతం కాకుండా చూడండి: పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ఇకనైనా సెక్యూరిటీ ప్రొటోకాల్ అమలుపై దృష్టి పెట్టాలి. ఇప్పటికీ అమలులో ఉన్న ఆ ప్రొటో కాల్ అన్ని కంపెనీలు పక్కాగా అమలు చేసేలా చూడాలి. ఆ మేరకు ప్రభుత్వం మానిటర్ చేయాలి.అచ్యుతాపురం సెజ్, ఫార్మా కంపెనీలో బ్లాస్ట్‌పై లోతైన విచారణ చేయాలి. తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలి. కారణాలు గుర్తించి, అన్నింటినీ సరి చేయాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఇవన్నీ కచ్చితంగా జరగాలి.

# సెంటు భూమి కూడా ఆక్రమణ కావడానికి వీల్లేదు

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్







**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 23 :**

జిల్లాలోని దేవాదాయ శాఖ, ప్రభుత్వ భూము ల్లోని ఒక సెంటు భూమి కూడా ఆక్రమణ కావడా నికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేం ధిర ప్రసాద్ అధికారులకు తేల్చి చెప్పారు. అలా జరిగితే చూస్తూ ఊరుకోబోమని, దాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులందరూ జాగ్రత్తగా పని చేయాలని హెచ్చరించారు. అధికారులకు తెలియకుండా భూ ఆక్రమణలు జరగబోవని, అందువలన ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండా లని కలెక్టర్ హితవు పలికారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భూ పరిరక్షణ జిల్లా స్థాయీ సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, దేవాదాయ శాఖకు చెందిన భూములు ఆక్రమణ కాకుండా పరిర క్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. జిల్లాలో చాలా విలువైన భూములు ఉన్నాయని,అవి ఆక్రమణలు జరిగాయని చెప్పారు. ఇకపై ఎటువంటి భూఆక్రమణలు జరగకుండా కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గతంలో ఎలా ఉన్నప్పటికీ, ప్రస్తుతం వాటిని ఆక్రమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకు అందరి అధికారుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న దేవాదాయ శాఖ భూము లను గుర్తించి, వాటికి సరిహద్దులను నిర్ణయిం చడం అధికారుల తక్షణ కర్తవ్యం అన్నారు. గుర్తించిన భూములకు ప్రహరీ గోడలు నిర్మించి, అవి ఆక్రమణ కాకుండా ప్రతి రోజూ పర్యవేక్షిస్తూ వుండాలన్నారు. ఇవన్నీ కాలపరిమితిని నిర్ణయించుకొని, ఆలోగా ఈ పనులు పూర్తిచే యాలని ఆదేశించారు. ప్రస్తుతం ఆక్రమణలో ఉన్న దేవాదాయ భూములకు సర్వే చేయించి, నోటీసులు జారీ చేయాలని, ఆక్రమణల తొలగింపుల్లో రెవిన్యూ, పోలీస్ శాఖల సహకా రం తీసుకోవాలని ఆదేశించారు.దేవాదాయ శాఖ ఉప కమిషనర్ కె.శిరీష మాట్లాడుతూ జిల్లాలోని 11 దేవాలయాలకు చెందిన భూము లు ఆక్రమణలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ఆక్రమణదారులకు నోటీసులు జారీచేసామన్నారు. వాటిపై తగిన చర్యలు తీసుకోవలసి ఉందని కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి డి. హుస్సేన్ సాహెబ్, పలు దేవాలయాల ఈఓలు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రిజిస్ట్రా ర్, తదితర శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## “ కొయ్యూరు”లో వాటర్ షెడ్ “డిప్యూటీ కమిషనర్” పర్యటన



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు23:**

వాటర్ షెడ్ డిప్యూటీ కమిషనర్ మరియు పిఆర్ అండ్ ఆర్డి ఆర్.శశిధర్ రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఆయిల్ పాల్మ్ రైతు, మరియు జీడి మామిడి రైతు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే లబ్ధి వివరాలను వివరించారు. ఈ పథకంతో మరింత లబ్ధి పొందాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ రైతులకు కూడా ఎరువులు ఉపాధి హామీ పథకం ద్వారా అందించాలని రైతులు ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీడి లోకేష్, ప్లాంటేషన్ మేనేజర్ కేజియా, ఏపీఓ బి. శ్రీనివాసరావు రాజు, జెఈ వీర్రాజు, వాటర్ షెడ్ పిఓ శంకర్రావు, టెక్నికల్ అసిస్టెంట్లు ధర్మారావు, సుబ్బారావు, ఉమా మహేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

## పంచాయతీ సమస్యలు పరిష్కరించండి

### బిజెపి నేత దుక్కెరి ప్రభాకర్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఆగస్ట్ 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా బిజెపి నాయకులు దుక్కెరి ప్రభాకర్ పంచాయతీలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అందులో ప్రధానంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పంచాయతీలో చేపట్టవలసినటువంటి సిసి రోడ్లు,డ్రైనేజీ, పంట కాలువలు, పాఠశాలల్లో ప్రహరీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక దృష్టి సారించాలని వినతి పత్రంలో కోరారు. అలాగే పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామనిహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీమరాజు,మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు సచివాలయం కార్యదర్శి కళ్యాణ్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధిలోని కృపా కమల్ నేతన్న వసతి గృహాన్ని సీజ్ చేసిన అధికారులు

### విద్యార్థులకు గవర్నమెంట్ హాస్టళ్లకు తరలింపు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఉన్న కృపా కమల్ నేతన్య వసతి గృహాన్ని శుక్రవారం అధికారులు పరిశీలించి సీజ్ చేయటం జరిగింది.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తాహసిల్దార్ ఎస్ఎల్వీ ప్రసాద్, ఏ టి డబ్ల్యూ జయ నాగలక్ష్మి, డిప్యూటీ తాహసిల్దార్ కుమారస్వామి వసతి గృహాన్ని పరిశీలించి అందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. నేతన్య గిరిజన సంఘం అని రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ,వసతి గృహం నిర్వహణకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకపోవడంతో, అధికారులు వసతి గృహాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వసతి గృహ నిర్వాహణకు సంబంధించి సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేవని,అందు నిమిత్తం వసతి గృహాన్ని సీజ్ చేయటం జరుగుతుందని తెలిపారు. వసతి గృహంలో ఉంటున్న 30 మంది పిల్లలను గవర్నమెంట్ ఆశ్రమ పాఠశాలలకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లలను గూడెం కొత్త వీధిలోని బాలికల ఆశ్రమ పాఠశాలకు,మగ పిల్లలను కొత్తూరు లోని బాలురు పాఠశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయంలోని ఆర్ఐ మహాదేవ్,సీనియర్ అసిస్టెంట్ పి చిన్నారావు, వీఆర్వో వసుపరి లింగాలు, ఏఎస్ఐ ఎస్ సంతోష్ కుమార్, మహిళా పోలీసు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 50శాతం రాయితీ తో వ్యవసాయ పరికరాలు సరఫరా...!

### మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి.


**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 23:**



2024-25 సంవత్సరానికి గాను వ్యవసాయ రైతులకు ప్రభుత్వం 50 శాతం రాయితీ పై వివిధ పరికరాలు లభిస్తాయని కొయ్యూరు మండల వ్యవసా యాదికారిణి ఉమాదేవి తెలిపారు. ఈ మేరకు అవసరమైన రైతులు రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని తెలియజేసారు. వీటిలో ప్రధానంగా ట్రాక్టర్ కు గరిష్టంగా హెచ్ పి ని (హార్స్ పవర్ ) బట్టి రెండు నుంచి మూడు లక్షల వరకు రాయితీ ఉంటుందని తెలిపారు. వీటిలో పవర్ టిల్లర్లకు 1లక్ష వరకు రాయితీ కల్పిస్తున్నరని, మిగిలిన పరికరాలకు 50 శాతం రాయితీ లభిస్తాయని ఆమె తెలిపారు. ఈ రాయితీ పై అవసరమైన రైతులు తమ పేరు తో రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని అన్నారు. సన్న, చిన్న కారు రైతులకు ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. అలాగే నీటి తొడకం నకు ఉపయోగపడే ఇంజన్లు, మందు కోట్టే స్పెయర్లు తదితర కూడా ఈ రాయితీ పథకం ద్వారా లభిస్తాయిని ఏ ఓ ఉమాదేవి తెలిపారు. మండలం లోని రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఈ రాయితీ ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సురక్షితంగా విషహర భాధిత 23 మంది చిన్నారులు డిచ్ఛార్జ్

### ఏటిడబ్ల్యూఓ క్రాంతికుమార్ వెల్లడి



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 23:**

కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థత కు గురై ఏరియా హాస్పిటల్ లో నాలుగు రోజుల పాటు వైద్యం పొందుతున్న 23 మంది పిల్లలు సురక్షితంగా ఉండటంతో వారిని స్వగ్రామాలకు చేర్చినట్టు కొయ్యూరు మండల గిరిజన సంక్షేమ శాఖ అధికారి క్రాంతికుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాయింత్రం నాటికీ శత శాతం అనారోగ్య చిన్నారులకు పూర్తి ఆరోగ్యం నయం కావటంతో వారందరిని ఇళ్ల కు చేర్పించినట్టు ఆయన తెలిపారు. ఈ నెల 20న కోటవురట్ల మండలం కైలాసపట్నం లో పరిశుద్దాత్మ ఆరాధన మత సంస్థ లో చదివే 86మంది పిల్లలు కలుషిత ఆహారం తిని ముగ్గురు మృతి చెందాగా, మిగిలిన పిల్లలు వివిధ హాస్పిటల్ లో వైద్యం పొందిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ లో 23మంది పిల్లలు వైద్యం పొందారు. వీరందరికి ఐటిడిఏ పి ఓ అభిషేక్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ లు, డి డి కొండలరావు, ఏటిడబ్ల్యూ ఓ క్రాంతికుమార్ డౌనూరు వైద్యులు ప్రత్యేక కేర్ తో ఏరియా హాస్పిటల్ లో వైద్యం కల్పించారు. గత రెండు రోజుల క్రితం 20మంది డిచర్జ్ కాగా, శుక్రవారం మిగిలిన 3 డిచ్ఛార్జ్ చేశారు. వీరందరికి ఎటువంటి ప్రాణహాని లేకుండా తగిన వైద్య సౌకర్యం కలించినట్టు ఏటిడబ్ల్యూ ఓ తెలిపారు. తమ పిల్లలను నిండు ప్రాణాలతో కాపాడిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పి ఓ అభిషేక్, డి డి కొండలరావు, ఏటి డబ్యూ ఓ క్రాంతికుమార్, వైద్యులు లలితా ప్రసాద్ తదితరులందరికి పిల్లలు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పై

# రసవత్తరంగా సాగిన గ్రామసభ







**గూడెం కొత్తవీధి పెన్ పవర్ ఆగస్టు 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల నిమిత్తం స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ రసవత్తరంగా సాగింది.ఈ గ్రామ సభలో పార్టీలకు అతీతంగా అందరూ ఒకచోట కూడి పంచాయితీ అభివృద్ధికై పనులను నిర్ణయించటం నిజంగా హర్షించదగ్గ విషయం. సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామ సభలో మొదట సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న 18 గ్రామాలకు సంబంధించి అభివృద్ధి పనులు, రైతులకు సంబంధించిన వ్యవసాయ అభివృద్ధి పనులకు దరఖాస్తులు చేయాలని కోరటంతో ప్రజలు తమ సమస్యలను సర్పంచ్ కు, సచివాలయం సిబ్బందికి అందించారు, ఈ కార్యక్రమంలో ప్రధానంగా మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. బిజెపి నేత దుక్కేరి ప్రభాకర్ మాట్లాడుతూ పంచాయతీలో ఉన్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకొని వచ్చారు. వీఆర్పీలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులను గురించి వివరించారు.అన్ని పార్టీల నాయకులు వచ్చినప్పటికీ అందరూ ఏకకంఠంతో పంచాయతీ అభివృద్ధి నిమిత్తం కూర్చొని పనుల తీర్మానం కొరకు చర్చించారు. సర్పంచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 33 అంశాలకు సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు తీర్మానాలు చేయడం జరిగింది. సభధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే ప్రతి పనిని సద్వినియోగం చేసుకోవాలని, పంచాయతీల అభివృద్ధి కొరకు ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమని తెలిపారు. అందరూ ఐకమత్యంగా ఉండి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీమరాజు ఉప సర్పంచ్ చిలకమ్మ, వీఆర్వో పద్మ, సెక్రటరీ కళ్యాణ్ కృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, మహిళా పోలీస్ భారతి,వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, సర్వేయర్ బుజ్జిబాబు, వైసిపి టిడిపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు, వీఆర్పీలు, గ్రామ పెద్దలు గ్రామైక్య సంఘం వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య స్థాపన, పంచాయతీరాజ్‌ల బలోపేతమే గ్రామ సభల లక్ష్యం.

### చింతపల్లి జడ్పీటిసి బాలయ్య, ఈవోపీఆర్డి శ్రీనివాసరావు.



**చింతపల్లి ఆగష్టు 23 పెన్ పవర్**

గ్రామ స్వరాజ్య స్థాపన, పంచాయతీరాజ్ వ్యవస్థల బలోపేతమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహిస్తుండడం శు భ పరిణామమని ఈఓపిఆర్డి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో ఆ పంచాయతీ సర్పంచ్ వనగల సోమరత్నం, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, ఈ ఓ పీ ఆర్ డి లు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూకొత్తపాలెంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి అభివృద్ధిని సంక్షేమాన్ని తద్వారా ప్రజలకు మంచి చేయాలని గ్రామాలలోని ప్రజల వద్దకు అధికారులను పంపి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు ఉన్న అవకాశాలు, వాటి ద్వారా ఎటువంటి అభివృద్ధి పొందవచ్చు, ప్రజలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం పై అవగాహన, గ్రామాలలో కావలసిన మౌలిక వసతులు, (సీసీ రోడ్లు, మురికి నీటి కాలువలు, వీధిదీపాలు) తదితర సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు దోహదపడతాయన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ప్రజలకు ఎంతో మంచి చేకూరుతుందని, అధికారులు చెప్పిన విషయాలు సావధానంగా విని మన ప్రాంతంలో అవసరమైన వాటికి ప్రతిపాదనలు ఇవ్వాలని ఈ సందర్భంగా గ్రామస్తులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపినాయక శారద, పంచాయతీ లోని గ్రామాల ప్రజలు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ లు, వార్డు సభ్యులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## సినర్జన్ యాక్టివ్ కర్మాగారం పై క్రిమిన చర్యలు తీసుకోవాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి







**పరవాడ (పెన్ పవర్ )ఆగస్టు 23**

పరవాడ ఫార్మసిటీలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో గురువారం రాత్రి నలుగురు కార్మికుల గాయాలకు గురయ్యారు జార్ఖండ్ ముగ్గురు విజయనగరం జిల్లాకు చెందిన ఒక్క కార్మికుడు గాయపడ్డారు సినర్జన్ యాక్టివ్ యూనిట్ 3లో సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రమాదం జరిగిన కంపెనీని ఆయన సందర్శించారు అనంతరం మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమంలో వరస ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని కార్మికుల రక్షణ భద్రత సంక్షేమం పూర్తిగా గాలికి వదిలేసాయని ప్రభుత్వం ఇప్పటికైనా సమగ్ర విచారణతో పాటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గాయపడ్డ వారికి మెరుగని వైద్యం అందించాలని గని శెట్టి డిమాండ్ చేశారు సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం, సిఐటియు జిల్లా కోశాధికారి బివి శ్రీనివాసరావు, సంతోష్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని సిఐటియు నేతల పరిశీలించారు.

## ఆంధ్రకేసరి టంగుటూరికి జిల్లా రెవెన్యూ అధికారి ఘన నివాళి



**అనకాపల్లి(పెన్ పవర్), ఆగస్టు 23**

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయ వీసీ హాలులో శుక్రవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సమాజానికి ప్రకాశం పంతులు అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు, కోపరేటివ్ ఆడిట్ అధికారి గోవిందరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దారకొండలో ఉపాధి హామీ పథకం పనులపై ప్రత్యేక గ్రామసభ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయతీలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించటం జరిగింది. ఈ సభను ఉద్దేశించి సర్పంచ్ రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని, మరియు గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్లు చెక్ డ్యాములు నిర్మాణం, అవసరమైన చోట బీటీ రోడ్డు కొరకు ఈ గ్రామ సభలో తీర్మానం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పంచాయతీలో గల ఉపాధి హామీ పనుల పథకంపై దరఖాస్తులు స్వీకరించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా ట్రైబల్ వెల్ఫేర్ ఎఈ రఘు, స్థానిక ఎంపీటీసీ మాడి రామన్న, ఉప సర్పంచ్ దొర నారాయణ, గ్రామస్తులు సుంకరి విష్ణుమూర్తి,మల్లుదొర, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఉత్సాహంగా గ్రామసభలు

## గ్రామాల అభివృద్ధికి తీర్మానాలు -గ్రామ సభలకు విశేష స్పందన











**పరవాడ ( పెన్ పవర్ )ఆగస్టు 23**

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో శుక్రవారం గ్రామ సభలు చాలా ఉత్సాహంగా జరిగాయి. ముందునుంటే గ్రామసభలకు హాజరుకావాలని అన్ని రాజకీయ పక్షాలకు చెదిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు సమాచార ఇవ్వడంతో ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజా ప్రతినిధులు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి తీర్మానాలు చేశారు. ముఖ్యంగా ముత్యాలమ్మ పాలెం, పరవాడ, వాడ చీపురుపల్లి, తిక్కవానిపాలెం, రావాడ, భరిణికం, వెన్నెల పాలెం, గొర్లి వాని పలెం, పి బోణింగి, ఈ బోనంగి, తానం, పంచాయతీల్లో ఆయా గ్రామ సర్పంచులు చింతకాయల సుజాత ముత్యాలు, సిరిపురపు అప్పలనాయుడు, మసేను, మోటూరు సన్యాసినాయుడు, బొద్దపు శ్రీను, వెన్నెల అప్పారావు, గొర్లి అమ్ములు, బండారు కల్పనా రాజశేఖర, పెదశెట్టి పూజ శేఖర్, కన్నూరు దేవి వెంకటరమణ తదితరుల అధ్యక్షతనలో పాటు ప్రత్యేక అధికారుల సమక్షంలో గ్రామసభలు జరిగాయి. మాజీ మండల అధ్యక్షులు పైల జగన్నాథరావు, మాస వరపు అప్పలనాయుడు వారి వారి గ్రామపంచాయతీలో జరిగే గ్రామసభల్లో ప్రత్యేకంగా పాల్గొన్నారు.

పెద్దముసిడివడ పంచాయతీ పరిధిలో జరిగిన గ్రామ సభలో వైసీపీ కూటమి నాయకులు మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.

మినహా తర్వాత ప్రశాంతంగా గ్రామసభ ముగిసింది. ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామ సభలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు . గ్రామ వార్డు మెంబరు లు, ఎంపిటీసి లు డ్వాక్రా గ్రూపులు ,అంగనవాడీ టీచర్లు ,సచివాలయం సిబ్బంది యవకులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ సభలను జయప్రదం చేశారు, మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాది హామీ నిధులు కేటాయింపు, గ్రామ ప్రజలకు కావలసిన ప్రాదమిక మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామ ప్రజలు గ్రామ సభ దృష్టి కి తీసుకురావడం జరిగింది . రాబోయే 5 సంవత్సరాలు కాలంలో చేయవలసిన పనులు ప్రణాళిక తయారు చేయడం జరిగింది. పంచాయతీ లో గల ముఖ్యమైన పనులు గుర్తించడం జరిగింది ప్రజలు నుండి స్వయంగా గ్రామ సర్పంచ్లు అర్జిలు స్వీకరించారు.

## సింహాద్రి ఎన్టీపీసీకి రజిత పురస్కార అవార్డు అందించిన టైమ్స్ గ్రూప్




**పరవాడ (పెన్ పవర్) ఆగస్టు 23**

సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్ఆర్ నిధులతో విద్య,బాల బడి ద్వారా విశేష సేవల అందించినందుకు గాను సింహాద్రి ఎన్టీపీసీకి టైమ్స్ గ్రూపు సంస్థ రజిత పురస్కారాన్ని ప్రకటించింది. శుక్రవారం గోవా లోని పనాజీ రాజభవన్ సమావేశ మందిరంలో జరిగిన 11వ జాతీయ సిఎస్ఆర్ 2024 సంవత్సరానికి గాను టైమ్స్ గ్రూపు అవార్డు ప్రకటించింది. సింహాద్రి ఎన్టీపీసీ తరపున చీఫ్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, సిఎస్ఆర్ మేనేజర్ కె .ప్రకాష్ రావు సంయుక్తంగా అవార్డు అందుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జి. మాడుగుల , చింతపల్లి గిరిజన గ్రామాలలో మూడు పాఠశాలలు అభ్యాస కేంద్రాలను సింహాద్రి ఎన్టీపీసీ నిర్వహిస్తుంది. సిఐఐ మార్గదర్శకత్వంలో అనకాపల్లిలో ఎన్జీవో ఆర్డిఎస్ఎస్ సహాయంతో సేవలు కొనసాగిస్తుంది. అవార్డు వేడుకల్లో సదానంద తనవాడే (పార్లమెంటు సభ్యుడు – రాజ్యసభ, గోవా), డాక్టర్ భాస్కర్ ఛటర్జీ (జ్యూరీ సభ్యుడు) హరీష్ చంద్ర (సిఎస్ఆర్ టైమ్స్ ఎడిటర్) సుభాష్ ఉత్తమ్ ఫల్ దేశాయ్ (గౌరవనీయులు) సహా విశిష్ట అతిథులు హాజరయ్యారు. సాంఘిక సంక్షేమ మంత్రి, రివర్ నావిగేషన్, ఆర్కైవ్స్ %ఇ% ఆర్కియాలజీ, గోవా ప్రభుత్వం).గిరిజన ప్రాంతాల్లో విద్యను అభివృద్ధి చేయడంలో ఎన్టీపీసీ సింహాద్రి చేసిన విశేష కృషికి ఈ అవార్డు దక్కింది.

## గాజువాకలో డిమోంటి కాలనీ 2 చిత్రం యూనిట్ సందడి



**గాజువాక, పెన్ పవర్, ఆగస్ట్ 23**

స్థానిక లక్ష్మీకాంత్ థియేటర్లో డిమోంటి కాలనీ 2 చిత్రం బృందం సందడి చేసింది. ఈ రోజు డిమాంటి కాలనీ 2 చిత్రం విడుదల సందర్భంగా చిత్రం దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు, నిర్మాత సురేష్ రెడ్డి ప్రేక్షకులతో కలిపి చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాక ప్రాంతం నుంచి నిర్మాతగా ఎదిగిన సురేష్ రెడ్డికి ఈ చిత్రం పెద్ద హిట్టుగా నిలబడి, భవిష్యత్తులో ఆయన మరెన్నో చిత్రాలు నిర్మించాలని తెలిపారు. అనంతరం డైరెక్టర్, నిర్మాత మాట్లాడుతూ డిమోంటి కాలనీ టు చిత్రం ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకుంటుంది అన్నారు. హర్రర్ సన్నివేశాలు భయపడతాయని, డిమోంటి కాలనీ కన్నా ఈ చిత్రం ప్రేక్షకులకు ఎంతగానో నచ్చుతుందని తెలిపారు.

## మొక్కల పెంపకానికి మూడు సంవత్సరాల మెయింటెన్స్ సద్వినియోగం చేసుకోవాలి

### ఏపీవో అప్పలరాజు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనుల నిమిత్తం చేపట్టిన గ్రామసభలో మండల పరిశీలకులుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ అప్పలరాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా హార్టికల్చర్ మొక్కల పెంపకానికి ప్రత్యేక చొరవ తీసుకుంది అని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హార్టికల్చర్ ద్వారా పంపిణీ చేసిన సిల్వర్,పండ్ల మొక్కలు, ఇతర మొక్కల కొరకు మూడు సంవత్సరాలు ఏ విధంగా మెయింటెన్ చేయాలి. దానికి ప్రభుత్వం ఏ విధంగా అమౌంట్ ఇస్తుందో రైతులకు వివరించారు. మూడు సంవత్సరాల మెయింటెన్స్ లో ప్రధానంగా దుక్కి దున్నటానికి, కంచె కట్టినందుకు, మొక్కలకు నీళ్లు పోసినందుకు, గెత్తం వేసుకున్నందుకు, అలాగే మొక్కల మధ్య అంతర్ పంటలు వేసినందుకుగాను ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా రైతులకు డబ్బులు మంజూరు చేయడం జరుగుతుందని, చాలామంది రైతులకు ఈ విషయం పట్ల అవగాహన లేక లబ్ధి పొందలేకపోతున్నారని హార్టికల్చర్ ద్వారా మొక్కలు వేసిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో అప్పాలరాజు తెలిపారు. అనంతరం సర్పంచ్ కుందేరి రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కళ్యాణ్ కృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వీఆర్వీ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి సమస్య ముఖ్యమే... "అయితే"

# అత్యవసరానికే ప్రాధాన్యం...!

### గ్రామసభలో ఎంపీపీ బడుగు రమేష్





**కొయ్యూరు,పెన్ పవర్ఆగస్టు 23**

గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించడం ముఖ్యమేనని, అయితే అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో మేరీ రోజ్, ఈఓపిఆర్డి ప్రసాద్ ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారి నేతృత్వంలో నేతృత్వంలో మండలంలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలో ఆయా పంచాయతీల సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగా రేవళ్లలో జరిగిన గ్రామసభలో ఎంపీపీ బడుగు రమేష్ పాల్గొని గ్రామ సభల యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. మరుగుదొడ్లు విద్యుత్తు తాగునీరు, వంట గ్యాస్ కనెక్షన్లు, అలాగే వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై వివరించారు. మండలంలోని రాజేంద్రపాలెం, కొయ్యూరు, చీడిపాలెం, మర్రివాడ, బంగారం పేట, అంతాడా, ఆడాకుల, కొమ్మిక, మఠం భీమవరం, యు చీడి పాలెం, కంటారం, బాలారం, డౌనూరు, చిట్టింపాడు, భూదరల్ల, శరబన్నపాలెం, తదితర 33 పంచాయతీలో జరిగిన గ్రామ సభల్లో ఆయా పంచాయతీల సర్పంచులు, ప్రత్యేక అధికారులు గ్రామసభల ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించి, ప్రజల నుండి వ్యక్తిగత సామాజిక సమస్యల విన్నపాలను స్వీకరించారు.

## దామనపల్లి లేదా మాడెం గ్రామంలో జియో టవర్ నిర్మించాలి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 23**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీలో దామనాపల్లి లేదా మాడెం గ్రామాలలో జియో టవర్ ను నిర్మించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కేంద్రంలో ఎయిర్టెల్ టవర్ ఉన్నప్పటికీ పంచాయతీలో అధిక శాతం మంది జియో వాడేవాళ్లు ఎక్కువగా ఉన్నారని వారు తెలిపారు.గతంలో దామనాపల్లిలో జియో టవర్ నిర్మిస్తారు అని తెలిపినప్పటికీ టవర్ ను నిర్మించలేదని వారు వాపోయారు. కావున ప్రజల సిగ్నల్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రజా ప్రతినిధులు దామనపల్లి లేదా మాడెం గ్రామాలలో జియో టవర్ నిర్మాణానికి సహకరించాలని వారు పత్రిక ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎం మత్య రాజు,ఎస్.సతీష్, బి.సతీష్, వైసిపి నాయకులు వంతల చంటిబాబు. మాజీ వాలంటర్ శ్రీను, ఎస్ వెంకటరమణ తదితరులు కోరుతున్నారు.

# గంజాయి రహితంగా గిరిజన ప్రాంతం

### జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్










స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 23 గంజాయి రహితంగా గిరిజన ప్రాంతాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ హెచ్చరించారు. వ్యవసాయ శాఖ,అటవీ శాఖ కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్,ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ గంజాయి సాగు నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాఖాధికారులు మండల స్థాయిలోను, గ్రామ స్థాయిలోను ఇంటర్ డిపార్టుమెంట్ కమిటీలు ఏర్పాటు చేసి గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి గంజాయిను సమూలంగా నిర్మూలించాలని చెప్పారు. కళాశాలలు, పాఠశాలలు, పాలిటెక్నికల్ కళశాలల్లో గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చలు జరగాలన్నారు. విద్యార్థులతో డిబేటింగ్ నిర్వహించాలని చెప్పారు. గంజాయి సాగు చేసే భూములను గుర్తించిన నివారణ చర్యలు, రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. అన్ని ఆసుపత్రులలో డి ఎడిక్షన్పై వైద్యాధికారులకు తగిన శిక్షణ అందించి గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించే వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించే సమయంలో గంజాయి నిర్మూలనపై గిరిజనులను చైతన్యవంతం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ ఏజెన్సీలో గంజాయిని సమూలంగా నిర్మూలించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. గంజాయి సాగు చేసే వారిపైన, వినియోగించే వారిని గుర్తించి కఠినంగా కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతగిరి, అరకు వ్యాలీ, జి.కె. వీధి, జి.మాడుగుల, ముంచంగిపుట్టు, పెదబయలు, చింతపల్లి మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో 62 కేసులు నమోదు చేసామని చెప్పారు. 234 మంది నిందుతులపై చర్యలు చేపట్టామన్నారు. 4386 కేజీల గంజాయిని సీజ్ చేసామన్నారు. 64 ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కళాశాలలు, పాఠశాలలు, గిరిజన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరిండెంట్ ఎస్. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, డిసిహెచ్ ఎస్ డా. కృష్ణారావు, పలువురు సి. ఐలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సింహాద్రి ,హిందూజా పవర్ ప్లాంట్ ల్లో పర్యటించనున్న ఎంపీ సీఎం రమేష్ ,ఎమ్మెల్యే పంచకర్ల

**పరవాడ (పెన్ పవర్) ఆగస్టు 23**

సింహాద్రి ఎన్టీపీసీ, హిందిజా పవర్ ప్లాంట్ ల్లో శనివారం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పర్యటిస్తారని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కార్యాలయం శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా ఉదయం 11 గంటలకు సింహాద్రి ఎన్టీపీసీలో పర్యటిస్తారని, అనంతరం హిందూజా పవర్ ప్లాంట్ కు వెళతారని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ మీద చంద్రబాబు వైఖరి స్పష్టం చేయాలి

**సుప్రీం కోర్టు జడ్జిలకు పేదరికం అంటే తెలీదు.**

**సుప్రీంకోర్టు జడ్జిలకు ఎస్సీ కాలనీలో ఎలా ఉంటాయో తెలియదు**

**కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 23 :**

ఎస్సీ వర్గీకరణ దళితులకు నష్టం కలిగిస్తుంది అని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. విశాఖపట్నం ద్వారకా నగర్ లో గల పౌర గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబా లకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వడం హర్షణీయం.దళితుల వర్గీకరణ మంచిది కాదు అన్నారు.దళితుల ఒకప్పుడు అంటరాని వారు అన్నారు. అంబేద్కర్ , నెహ్రూ తదితరులు కృషి కారణంగా దళితులకు రిజర్వేషన్లు ఇచ్చారు. సుప్రీం కోర్టు తీర్పు లో రాజ్యాంగ స్ఫూర్తి లేదని విచారం వ్యక్తం చేశారు. క్రీమిలేయర్ అంటున్న 34 మంది సుప్రీం కోర్టు జడ్జీలకు పేదరికం అంటే తెలీదు. వీరిలో 20 మంది ఒకే అగ్ర వర్ణం వారు వున్నారు. వీరికి ఎస్సీ కాలనీలు ఎలా వుంటాయో తెలీదు. 70 కోట్ల ఓ బీ సి జనాభా వుండగా ముగ్గురు మాత్రమే జడ్జీలు, ఒకే మైనారిటీ జడ్జి వున్నారు. జడ్జీలలో వర్గీకరణ అవసరం లేదా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ తుషార్ మెహతా వినతి మేరకు వర్గీకరణ చేయించారు అని ఆరోపించారు. దీనికి బీజేపీ మద్దతు ఇచ్చినట్టే అన్నారు. దళితులను విభజించి పాలించు అన్న రీతిలో కేంద్రం పాలన చేస్తుంది. వర్గీకరణ తో దేశ సమగ్రత దెబ్బ తింటుంది అని ఆందోళన వ్యక్తం చేసారు. కేంద్రం 2028 లో అన్ని రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు మీద సిఎం చంద్ర బాబు నాయుడు వైఖరి స్పష్టం చేయాలి అని కోరారు. తిరుపతి గొప్ప పుణ్య క్షేత్రం అన్నారు. కొన్ని ఫైళ్లు గత వారం కాలి పోయాయి. విజిలెన్స్ అధికారుల విచారణ కి ముందే కాలిపోవడం అనుమానాస్పదం అన్నారు. అవినీతి వున్న పోలవరం, టీటీడీ వంటి ఫైళ్లు కాలి పోతున్నాయి. వైసిపి ప్రభుత్వం రూ. 1200 కోట్లు తిరుపతి హుండీ ప్రజా దనం వృథాగా ఖర్చు చేశారు. ఇందులో పది శాతం కమిషన్ కింద వంద కోట్లు చేతులు మారాయి. విచారణకు ముందే ఒక ఎస్పీ స్తాయి అధికారి ని ఎందుకు తొలగించారు కారణం ఏమిటి. సిఎం చంద్ర బాబు నాయుడు అవినీతి కి అనుకూలమా అని ఎద్దేవా చేశారు. ఏ పి అంటే అమరావతి, పోలవరం అన్నారు. పోలవరం ప్రాజెక్టు కి వైఎస్ఆర్, కిరణ్ కుమార్ రెడ్డి, చంద్ర బాబు నాయుడు, జగన్ హయాంలో ఖర్చు వివరాలు బహిర్గతం చేయాలి. ఈ ప్రాజెక్టు కోసం రూ. 30 వేల కోట్లు ఖర్చు చేశాం అని ఇంకా 30 వేల కోట్లు కావాలి అంటున్నారు. ప్రజలు ఆత్మ గౌరవం గంగలో కలిపేశాయి రెండు కుటుంబాలు. ఆంధ్ర, ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రములలో ఈ రెండు కుటుంబాలు వున్నాయి అని ఆరోపించారు. ఈ కుటుంబాలకు అరెస్ట్ చేయకుండా ఈడి, సీబీఐ నిద్ర పోతున్నాయి అని విమర్శించారు.

# నాతవరం మండలంలో ఊరూర విజయవంతంగా గ్రామ సభలు....

*నాతవరం గ్రామ సచివాలయం వద్ద పండుగ వాతావరణంల గ్రామసభ...*

*87 రకాల ఉపాధి పనులతో గ్రామాలు అభివృద్ధికి చర్యలు.........*

*జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్య చంద్ర.....*







**నాతవరం పెన్ పవర్ (ఆగష్టు 23)**

నాలుగు వేల ఐదు వందల కోట్ల నిధులతో 87 రకాల ఉపాధి పనులతో రాష్ట్రంలో అన్ని పంచాయతీలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వ చర్యలు చేపట్టబోతుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు.శుక్రవారం మండలంలోని 31 పంచాయతీలలో గ్రామసభలు విజయవంతం గా నిర్వహించారు.చెర్లోపాలెం రామాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభకు హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ 54లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలతో పాటుగా ఒకే రోజు 13326 చారిత్రాత్మక గ్రామసభల మహా ఉద్యమాన్ని ఉపముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారన్నారు.గ్రామ స్వరాజ్య సాధను గ్రామసభలతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఈ గ్రామసభల ద్వారా పనులను గుర్తించి ఆమోదించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ గొలగాణ రాణి, ఎన్నారై శెట్టి సతీష్ ,మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ,మాజీ ఎంపీటీసీలు అప్పిరెడ్డి మాణిక్యం, బంగారు సూరిబాబు,ఎంపిడిఒ.వి హనుమంతరావు,మండల ఏపీవో ,మండల హౌసింగ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్.ఏఈ,నాతవరం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, శంకర్,సర్పంచ్ పైల శిరిష ,మాజీ సర్పంచ్ మాకిరెడ్డి వెంకటరమణ,మాజీ ఎంపిటిసి మాకిరెడ్డి కొండయ్యనాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ రమణారావు, వీఆర్వో బాబు,సామర్ల రామారావు,జీవిరెడ్డి రాజు బాబు,విఆర్పి చింతకాయల సత్యనారాయణ, వైస్ సర్పంచ్ రాజు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతపల్లి మేజర్ పంచాయతీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### గ్రామ సభలో మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత





**చింతపల్లి ఆగష్టు 23 పెన్ పవర్**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చింతపల్లి మేజర్ పంచాయతీలో సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ సభను చింతపల్లి ఎంపీడీవో ఆశాజ్యోతి, కూటమి పార్టీల నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో పలు సమస్యలను గ్రామసభ దృష్టికి స్థానిక ప్రజలు తీసుకువచ్చారు. అందులో ముఖ్యంగా మండల కేంద్రంలోని సాయి నగర్, నెయ్యిల వీధి వంటి పలు వీధులలో త్రాగునీటి కుళాయిలు సక్రమంగా పనిచేయడం లేదని, అనేక చోట్ల గొట్టాలు మరమ్మతులకు గురై నీరు వృధాగా నేల పాలవుతుందని, వీధి కులాయిలలో నీటి సరఫరా ఆగిపోవడంతో త్రాగునీటికి ఇక్కట్లను ఎదుర్కొంటున్నామని పలువురు ప్రజలు గ్రామసభలో విన్నవించారు. అదే క్రమంలో మండల కేంద్రంలోని పెద్ద పైపు ఊటనీటిని నిలువ చేసి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పలు వీధులలో డ్రైనేజీ వ్యవస్థ లేదని, దాని కారణంగా మురుగునీరు రహదారులపైనే ప్రవహిస్తుందని, పలుచోట్ల మురికిగుంటలు ఏర్పడి అపారిశుద్ధ్యం నెలకొందని, ఆయా చోట్ల డ్రైనేజీలను నిర్మించాలని కోరారు. ఆయా గ్రామాలలో అంగన్వాడీ సెంటర్ల భవనాలు నిర్మించాలని, పంచాయతీలోని మారుమూల గ్రామాలకు లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, ఉపాధి హామీ పనులలో కూలీ డబ్బులు జమ కావడంలో ఆలస్యం అవుతుందని, సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పుష్పలత, ఎంపీడీవో ఆశాజ్యోతిలు మాట్లాడుతూ గ్రామ సభలో వచ్చిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజలతో చర్చించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ షేక్ నూర్ సాహెబ్, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా సభ్యులు కదుల శ్రీనివాసరావు, జనసేన మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి, వైకాపా కో ఆప్షన్ నెంబర్ షేక్ నాజర్ వల్లి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ సారాద్యంలో వంచుల సచివాలయంలో గ్రామసభ



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఆగస్టు23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో ఉపాధి హామీ పథకం పనుల నిమిత్తం సర్పంచ్ వనపల కాసులమ్మ సారాథ్యంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవలసినటువంటి అభివృద్ధి పనులను నిర్ణయించారు.ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవలసిన పనులను గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జోరంగి సరస్వతి, డి డి ఓ సెక్రెటరీ రాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్ శ్రీధర్, వైసీపీ సీనియర్ నాయకులు రాజేష్, కూటమి నేతలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 23**

శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## సర్పంచ్ పూర్ణిమ సారథ్యంలో గ్రామసభ





**హుకుంపేట,పెన్ పవర్, ఆగస్టు 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో రచ్చబండ వద్ద స్థానిక సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ అధ్యక్షతన ఉపాధి హామీ పథకం పనుల నిమిత్తం ఏర్పాటుచేసిన గ్రామసభ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పంట కాలువలు, ఇతర మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల కొరకు ప్రత్యేక తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణిమ తో పాటు ఎంపీడీవో వెంకటరమణ, ఈవో పి ఆర్ డి అప్పలరాజు, ఎంపీటీసీ రమ, ఏఈ శంకర్ రావు, ఫీడ్ అసిస్టెంట్ రామయ్య, వార్డు సభ్యులు వెంకట్,నూకరాజు భాస్కర్,అన్నపూర్ణ, నాయకులు అనిల్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుకి.. ఘన నివాళులర్పించిన జిల్లా అదనపు ఎస్పీ దేవ ప్రసాద్





**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 23**

స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మహా నాయకుడు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయనకు జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ఘన నివాళులు అర్పించారు. అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీకి ఎదురు నిలిచి, చొక్కావిప్పతీసి గుండెచూపి 'కాల్చమని' నిబ్బరంగా నిల్చి తెల్లదొరలను హడలెత్తించి ఆంధ్రకేసరని పేరొందిన మహానుభావుడు టంగుటూరి ప్రకాశం పంతులని, నిజాయితీ, నైతిక విలువలతో కూడిన జీవనశైలి నేటి యువతకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గాన్ని మనమందరం అనుసరించి రాష్ట్ర, దేశ అభ్యున్నతికి పాటు పడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కె.లక్ష్మణమూర్తి, ఎస్.లక్ష్మణమూర్తి, ఆర్.వి.వి. ఎస్.ఎస్.సిహెచ్.చంద్రశేఖర్, ఏ.ఓ శ్రీమతి బి.శారద, ఎస్సై బి.అంజిబాబు మరియు కార్యాలయ సిబ్బంది చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## గ్రామ, వార్డు వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

***4 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి.***

**వాలంటీర్లకు పదివేల వేతనాల హామీ నెరవేర్చాలి.**

**-మండల గ్రామ వాలంటీర్స్ యూనియన్ అధ్యక్షుడు గొల్లోరి దేవా**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 23**

రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లను ఉద్యోగ భద్రత కల్పించాలని, బలవంతంగా రాజీనామాలు చేసిన గ్రామ, వార్డు వాలంటీర్సులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ముంచంగిపుట్టు మండల గ్రామ వాలంటీర్స్ యూనియన్ అధ్యక్షుడు గొల్లోరి దేవా గ్రామసభలో ఫిర్యాదు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ వార్డ్ వాలంటీర్లను జాబ్ చార్ట్ ప్రకటించి 10,000 రూపాయల కనీస వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన గ్రామసభలలో గ్రామ వాలంటీర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలో 23 పంచాయితీలలో వాలంటరీలందరూ కలిసి గ్రామ సభ నోడల్ అధికారులను వినతి పత్రాన్ని అందించమన్నారు. పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన వారు వాలంటీర్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నారు. కేవలం 5000 రూ..గౌరవ వేతనానికి ఐదేళ్లుగా పనిచేయడానికి లక్షలాదిమంది సిద్ధపడ్డారంటే నిరుద్యోగ్య సమస్య ఏ స్థాయిలో ఉన్నదో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామ వార్డు వాలంటీర్లకు పదివేల వేతనాలు చెల్లిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, బకాయి వేతనాలు చెల్లించి వాలంటీర్ల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# తూతూ మంత్రంగా ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహణ

### అన్ని గ్రామాల లబ్ధిదారులకు సమాచారం చేరవేయకుండా గ్రామ సభ ఎలా జరుపుతారు?

### దానివల్ల ప్రజలకు ఉపయోగం ఏమిటి! -సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనంజయ్





**చింతపల్లి .ఆగష్టు 23 పెన్ పవర్**

ఉపాధి హామీ గ్రామ సభలు మంత్రంగా జరగడం వల్ల ప్రజలకు ఉపయోగం లేదని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజయ్ ఆరోపించారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా పంచాయతీ కేంద్రంలో నిర్వహించాల్సిన ఉపాధి హామీ గ్రామసభ శుక్రవారం రెండవ సచివాలయం కోరుకొండ గ్రామంలో జరిగింది ఈ కార్యక్రమంలో హాజరైన ధనుంజయ్ పలు అంశాలపై మండల ప్రజా ప్రతినిధులు పంచాయితీ పాలకవర్గ అధికారులను ప్రశ్నిస్తూ ఉపాధి హామీ గ్రామసభ నిర్వహణకు సంబంధించి అనేక అంశాలు జోడించి ఉన్నారని వాటిని ఉపయోగించుకోవటానికి ప్రజలందరూ భాగస్వామ్యం అయితేనే గ్రామ సభ వల్ల ఉపయోగం ఉంటుందని అటువంటిది అన్ని గ్రామాల ప్రజలకు సమాచారం ఎందుకు చేరవేయకుండా తూతూ మంత్రంగా నడుపుతున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా గ్రామ సభ వల్ల ప్రజలకు జరిగే ఉపయోగాలు ఏంటో అవగాహన కల్పించి అధిక సంఖ్యలో అన్ని గ్రామాల ప్రజలను భాగ్యస్వామ్యం చేస్తే అనేక సమస్యలు వచ్చి ఉండేవి అని నిలదీశారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామ సభ పేరుకే తప్ప ప్రజలకు మేలు చేసింది నామ మాత్రమేనని ఎద్దేవా చేశారు. ఉపాధి హామీ గ్రామ సభ అంటే లబ్ధిదారులకు ఏ విధమైన లాభాలు ఉన్నాయి ఇంకా ఏం చేస్తే మెరుగ్గా ఉంటుందని చర్చించిన తర్వాత జరగబోయే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి సిపార్స్ చేయాలని అంతేకానీ ఎంతమంది వస్తే అదే కొంతమందితో ఏదో సమస్యలు గుర్తించి ఒకేరోజు అయిపోవాలి అంటే సమాచారం లేక సభకు రాని వాళ్ళు అధిక సంఖ్యలో ఉన్నారని వారి యొక్క సమస్యలు తీరేది ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గతంలో ఏ ఏ సమస్యలపై అర్జీలు వచ్చాయి అందులో ఏ ఏ సమస్యలు పరిష్కారం అయ్యాయి మిగతా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదు అన్న విషయాలు కనీసం చర్చించకపోవడం గ్రామసభ నిర్వహణ పద్ధతి కాదని ఇదేం పద్ధతి అని నిలదీశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్ర బడ్జెట్లో బిజెపి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే చాలా తక్కువ కేటాయించిందని అన్నారు. ఒకపక్క సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీరెట్లు 400కు పైగా పెంచాలని కనీసం 150 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తుంటే మరో ప్రక్క ప్రభుత్వం ఉపాధి హామీ బడ్జెట్ ఆశించినంత కేటాయించలేదని విమర్శించారు దానికోసం కూటమిలో ఉన్న పార్టీలు ఏవి ప్రశ్నించడం లేదని ఇది ప్రజలకు నష్టం తప్ప పార్టీ నాయకులకు కాదని అన్నారు. అందుకోసం ఒకపక్క ఉపాధి హామీ పథకాన్ని ప్రోత్సహిస్తూనే మరో ప్రక్క ఈ పథకానికి తూట్లు పొడిచే కార్యక్రమం కేంద్రంలోని కూటమి ప్రభుత్వం చాప కింద నీరులా ప్రయత్నిస్తుందని అన్నారు. అత్యధిక గ్రామాల్లో ముఖ్యంగా పంట కాలువలు సమస్య ఉందని, చెక్ డ్యాం మరమ్మతులు, ఇందులో తాజంగి జలాశయం లోని కుడి, ఎడమ కాలువలు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు జరిగితే వందల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గ్రామాల్లో స్కూల్ బిల్డింగుల మరమ్మత్తులు ఉన్నాయి, అంగనవాడి భవనాలే లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి సిసి రోడ్లు, మురుగు కాలువల సమస్య చాలా ఎక్కువే ఉందని ఇలాంటప్పుడు అన్ని గ్రామాలకు సమాచారం చేరవేయకుండా గ్రామ సభ నడిపితే ప్రజలకు ఏ విధమైన అభివృద్ధి పనులు అందుతాయి అని మండిపడ్డారు. అంతేకాకుండా మేజర్ పంచాయతీ అయినా తాజంగి పంచాయతీ కేంద్రంలో గ్రామసభ నిర్వహించకుండా రెండవ సచివాలయం పరిధి శివారు గ్రామంలో నిర్వహించడం వల్ల చాలామంది ఉపాధి లబ్ధిదారులు వ్యతిరేకించి రాలేదని పంచాయతీ పాలకవర్గం చేసిన పెద్ద తప్పు అని నిలదీశారు. సభలో పలు గ్రామాల పెద్దల నుండి ఈ వ్యతిరేకత ఎక్కువగా వచ్చింది.గత ప్రభుత్వం నుండి ఇప్పటిదాకా ఐదు సంవత్సరాల మొత్తం ఎప్పుడు తాజంగి పంచాయతీ కేంద్రంలో పద్ధతిగా గ్రామసభ నిర్వహించకపోవడం మండల ప్రజా పరిషత్ ప్రతినిధి మరియు పంచాయితీ పాలకవర్గం నిర్లక్ష్యమని దానివల్ల చాలా గ్రామాల లబ్ధిదారులు పనులు చేయించుకునే అవకాశాలు కోల్పోయారని అన్నారు. దీనికి పంచాయితీ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏ సమాధానం చెప్తారో ప్రశ్నించారు. అంతేకాకుండా ఉపాధి హామీ గ్రామ సభలకు సంబంధం లేని అంగన్వాడీలు, ఆశా వర్కర్లను వారి యొక్క విధులను భంగం కలిగించి గ్రామ సభలో కూర్చోబెట్టడం వల్ల వారి యొక్క సేవలు ప్రజలకు అందకుండా ఆటంకం కలిగించారని ఇది చాలా తప్పుడు విధానమని ఇంకెప్పుడు కూడా ఇటువంటి కార్యక్రమాలకు వారిని ఉపయోగించకూడదని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గ్రామ ఉమ్మడి అభివృద్ధి పనులకే కాకుండా రైతుల వ్యక్తిగత వ్యవసాయ పనుల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి పనులు కల్పిస్తే పేద మధ్య తరగతి రైతులందరికీ కాస్తో కూస్తో ఆర్థిక అభివృద్ధి తో పాటు వ్యవసాయ అభివృద్ధి కూడా జరుగుతుందని ఆ విధమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జరిగిన గ్రామసభలు సమస్యలపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకుండా అధికార పార్టీల నాయకత్వ ప్రచారానికి ఉపయోగపడినట్టుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తాజంగి, బాసింగి కొత్తూరు, వంతమామిడి ఇంకా పలు గ్రామాల పెద్దలు బోనంగి లింగమూర్తి ,బోనంగి పెద్దబ్బాయి పడాల్, కూడా రాజేష్, కీముడు నాగేశ్వరరావు, కావేర్ల గణపతి మొదలైన పలువురు గ్రామసభ నిర్వహణపై పాల్గొని నిలదీశారు. కార్యక్రమంలో ప్రతి కొద్ది మందే ప్రజలు పాల్గొన్నారు.

# చుట్టుప్రక్కల మొక్కల లోనే ఔషధ గుణాలు

### ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ కనకరాజు







**గంగవరం ,పెన్ పవర్, ఆగస్టు 23:**

మన చుట్టూ ప్రక్కల గల పరిసరాల్లో గల మొక్కలలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కనకరాజు అన్నారు. శుక్రవారం గోకవరం మండలం కొత్తపల్లి లో గల ఆదర్శ ఫార్మసీ కాలేజీలో ఔషధ మొక్కల పై జాతీయ సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలంలో ఎటువంటి ఔషధలు వాడారు వాటిని ఆధునిక కాలానికి అనుగుణంగా మార్చి నేటి తరానికి ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులు చిత్ర ప్రదర్శన ద్వారా వివరించడం అభినందనీయమన్నారు .కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు మాట్లాడుతూ ఔషధ మొక్కలను మందులుగా తయారు చేసి క్రయవిక్రయాలకు అనుమతులు ఎలా పొందాలో వివరించారు. అధ్యాపకులు ప్రేమ్ కుమార్, దీపిక ఆధ్వర్యంలో విద్యార్థులు అజీర్ణం, ఉబ్బసం, కడుపులో పుండ్లు ,అధిక ఉత్పత్తిని నిర్మూలించి, వీర్యకణ ఉత్పత్తి, అధిక రక్తపోటు, రుతుక్రమ సమస్యలు, జ్వరం, ఆకలి, మధుమేహం, కీళ్ల నొప్పులు, అవ్వట గ్రంధి సమస్యలు, అతి చిన్న సూక్ష్మ క్రిములు వల్ల కలిగే వ్యాధుల నిర్మూలనకు ఉపయోగించే మొక్కలను ప్రదర్శించి విద్యార్థులకు వివరించారు. ఈ ఔషధ మొక్కల ప్రదర్శనను జూనియర్ కళాశాల, పదవ తరగతి విద్యార్థులు సుమారు 500 మంది వీక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సృజిని, అధ్యాపక బృందం కామేష్, గణేష్ ,వలస రెడ్డి, డాక్టర్ పైడిరాజు, విజయకుమార్, సంకీర్తన, భార్గవి, దీప్తి, రామలక్ష్మి, స్వర్ణ, కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి టంగుటూరి కి బ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీ ఘన నివాళి

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 23**

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి బ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్బం గా బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ప్రకాశం పంతులు సేవలను కొనియాడా రు.సమాజానికి ప్రకాశం పంతులు అందించిన సేవలను స్మరించుకున్నారు.వైజాగ్ బ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు టీఎస్ఆర్ ప్రసాద్, అధ్యక్షులు కె. చరణ్ కుమార్, సొసైటీ నాయకులు కె.నరసింహ మూర్తి, వి. హనుమంతరావు, శర్మ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ము రేపుతున్న కమిటీ కుర్రాళ్ళు

### నిర్మాత నీహారిక కొణిదెల హీరో సందీప్



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 23**

నిహారిక కొణిదెలజ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడి యోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం కమిటీ కుర్రోళ్ళు' యూనిట్ శుక్ర వారం విశాఖలో సందడి చేసింది. సూర్యా బాగ్ లో గల శ్రీ వేంకటేశ్వర థియేటర్లో ఈ యూనిట్ సందడి చేశారు. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. ఆగస్ట్ 9న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేశారు. చిత్ర విజయోత్సాహంతో ఈ యూనిట్ నిహారిక కొణిదల తో పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. చిత్రం నిర్మాత నీహారిక కొణిదెల మాట్లాడుతూ, ఈ సినిమా ఈనెల 9 న విడుదల అయ్యి పెద్ద విజయం సాధించింది అన్నారు. అనుదీప్ దేవ్ వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసించారు. ఆర్ ఆర్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా వచ్చాయి అన్నారు. ఇది 1990 దశకంలో కథాంశం అన్నారు. తాను కూడా 90 కిడ్ కావడంతో వంశీ చెప్పిన కథకు కనెక్ట్ అయ్యాను అన్నారు. నాన్న, వాళ్ళు గోదావరి జిల్లా అయినా తాను పుట్టి పెరిగినది హైదరాబాద్ అన్నారు. నాన్న కూడా కథ విని బాగా కనెక్ట్ అయ్యారు అని సంతొషం వ్యక్తం చేశారు. గ్రామీణ జాతర బ్యాక్



డ్రాప్ తో కథ నడుస్తుంది అన్నారు. ఇందులో ఐదుగురు అమ్మాయిలు, 11 మంది యువకులు వుంటారు అన్నారు. వ్యవస్థ ఎలా ఉంటుంది అన్నది ఈ సినిమాలో చూపించాం అన్నారు. పంచాయితీ ఎన్నికలలో రాజకీయాలు ఎలా వుంటాయి అన్నది చిత్రంలో చూపించాం అని పేర్కొన్నారు. ఇది భావోద్వేగాలు, డ్రామతో కూడిన చిత్రం అన్నారు. సినిమా అన్ని సెంటర్లలో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో నడుస్తుంది అన్నారు. విశాఖ తో తనకు మంచి అనుబంధం వుంది అన్నారు. తన తొలి సినిమా షూటింగ్ విశాఖలో జరిగింది అన్నారు. విశాఖలో పెద్ద హిట్ కావడం సంతో షకరం. సినిమా బాగుందా అని ప్రేక్షకులను అడిగారు. తదుపరి సినిమా విశాఖలోనే చేద్దాం అన్నారు. విశాఖ కు చెందిన ప్రసాద్, సందీప్, రుషిక తదితరులు ఇందులో నటించారు అన్నారు. అమలా పురం, గన్న వరం ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ప్రతి మనిషి జీవితంలో జరిగే సంఘటనలు ఇందులో వున్నా యి. పెద్దోడు పాత్ర అందరినీ ఆకట్టుకునే విధంగా వుంది. ఈ సినిమా పూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అన్నారు. దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ, విశాఖ నటులు ఎక్కువగా వున్నారు. మీ చిన్నతనం ముచ్చట్లు గుర్తొచ్చా యి అని అడిగారు. మూడో వారం కూడా సినిమా ప్రదర్శించడం సంతోషకరం. ఓ టి టీ వున్నా సరే ప్రేక్షకులు పెద్ద ఎత్తున థియేటర్లు కి వస్తున్నారు. కొత్త నటులతో సినిమా తీసినా పెద్ది హిట్ అవుతుంది అని ఈ సినిమా నిరూపించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద విజయం సాధించింది. ఈ చిత్రానికి సీక్వెల్ చేసే ఆలోచనలో ఇంకా లేదు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇది 30 ఏళ్ల జీవితం. అన్ని ఏమోషన్స్ వుంటాయి. ఊర్లో జరిగే అన్ని ఏమోషాన్స్గా వచ్చాయి.చిత్రం నటుడు ప్రసాద్ మాట్లాడుతూ, తాను ఇందులో పెద్దోడు పాత్ర చేశాను అన్నారు. కామెడీ , ఏమోషన్స్ తో కూడిన చిత్రం అన్నారు. విశాఖలో పెద్ద విజయం సాధించింది అన్నారు.నటుడు సందీప్ సరోజ్, దీపక్ తదితరులు మాట్లాడుతూ, విశా ఖ లో హిట్ అయితే రాష్ట్రంలో సినిమా హిట్టే అన్నారు. పిల్లలు, పెద్దలు సినిమా బాగా ఎంజాయ్ చేస్తున్నారు. నిర్మాత, దర్శకులకు రుణపడి ఉంటాం. విశాఖ ప్రజలు సినిమా అభిమానులు అన్నారు. మెగా ఫ్యామిలీ స్ఫూర్తి తో వర్ధమాన నటులం అయిన తాము ముందు కు వెళతాం.ప్రేక్షక దేవుళ్ళకు ధన్య వాదాలు తెలిపారు. నటి రుషిక మాట్లాడుతూ తాను ఇందులో పద్మ పాత్ర చేశాను. నిర్మాతకు ధన్య వాదాలు తెలిపారు. కో ప్రొడ్యూసర్ ఫ ని మాట్లాడుతూ, ప్రతి ఊరు వాడలో ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. విశాఖలో విజయ యాత్ర చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మీడియా కూడా పెద్ద ప్రచారం చేసింది అని ధన్య వాదాలు తెలిపారు. ప్రేక్షక దేవుళ్ళకు ధన్య వాదాలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో చిత్ర నటీనటులు, వేంకటేశ్వర థియేటర్ మేనేజర్ నరసింహారావు, డిస్ట్రిబ్యూటర్ పూర్వి పిక్చర్స్ ప్రతినిధి , పాల్గొన్నారు.

# జిల్లాలో 79 పంచాయతీల్లో గ్రామసభలు

## ఆనందపురం మండలం గంభీరంలో జిల్లా స్థాయి కార్యక్రమం

## భాగస్వామ్యమైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్







**విశాఖ సిటి. పెన్ పవర్, ఆగస్టు 23**

విశాఖపట్టణం జిల్లా గ్రామీణ మండలాలైన ఆనందపురం, భీమిలి, పెందుర్తి, పద్మనాభం మండలాల పరిధిలో 79 పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల ఆదేశాల మేరకు జిల్లాలో గంభీరంలో నిర్వహించిన గ్రామసభలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ భాగస్వామ్యమ య్యారు. ప్రజల సమక్షంలో వివిధ పనులకు సంబంధించి సమష్టి నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే పనులపై సమగ్రంగా చర్చించారు. పలు అంశాలపై తీర్మానాలు చేసుకున్నారు. జిల్లాలోని 79 పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని సమష్టి నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు రూ.10 కోట్ల పనులకు ఆమోదం తెలిపారు. గ్రామసభల ద్వారా స్థానిక సంస్థలు బలోపేతం గంటా శ్రీనివాసరావు ఆనందపురం మండలం గంభీరంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పలు అంశాలపై మాట్లాడారు. అప్పుడు ఎన్.టి. రామారావు చొరవతో పంచాయతీలకు తగిన ప్రోత్సాహం లభించిందని, అలాంటి ప్రోత్సాహం నేడు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల చొరవతో లభిస్తోందని పేర్కొన్నారు. పండగ వాతావరణంలో రాష్ట్ర మొత్తంలో గ్రామసభలు జరిగాయని, దానిలో భాగంగా జిల్లాలోని గంభీరంలో గ్రామసభ నిర్వహించుకుంటు న్నామని, ఇదొక సంతోషకర పరిణామమని అన్నారు. ఈ గ్రామసభల ద్వారా 87 రకాల పనులు మనకు మనమే స్వయంగా నిర్ణయం తీసుకొని అమలు చేసే అవకాశం లభించిందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పని చేసుకునేందుకు అందరూ కలిసి కట్టుగా సమష్టి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. ఆదాయ వనరులను పెంపొందించుకునేందుకు దిశగా పంచాయతీలో ఆలోచించాలని, ప్రజా ఉపయోగ పనులను చేపట్టాలని సూచించారు. ప్రజలకు, పాలకులకు గౌరవం పెంచే విధంగా నేడు గ్రామసభలు జరుగుతున్నాయని ఉద్ఘాటించారు. జిల్లాలో పటిష్ఠమైన పాలనా యంత్రాంగం ఉందని, ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే గంటా సూచించారు. ప్రపంచంలోనే గంభీరానికి ఓ ప్రత్యేకత ఉందని.. ఇక్కడ ఐఐఎం ఉందని, ఆర్గానిక్ పంటలకు తగిన ప్రోత్సాహం లభిస్తుందని గుర్తు చేశారు. ఇలాంటి గ్రామసభల ద్వారా పంచాయతీలకు పూర్వ వైభవం వస్తుందని పేర్కొన్నారు. గంభీరాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్ ఒకేసారి ఇన్ని చోట్ల గ్రామసభలు నిర్వహించటం పంచాయతీ వ్యవస్థలో వచ్చిన గొప్ప సంస్కరణగా చెప్పొచ్చని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. ఇలాంటి వేదికల నుంచి జవాబుదారీతనంతో కూడిన సమష్టి నిర్ణయాలు తీసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. స్వయంగా.. స్థిరంగా ఆదాయ వనరులు పెంపొందేలా ఆలోచించి ముందుకెళ్లాలని ప్రజలకు సూచించారు. గ్రామ పాలన, సమష్టి నిర్ణయాలు, ప్రభుత్వం నుంచి అందే సాయం, వచ్చే పథకాలు తదితర అంశాల గురించి ప్రజలు ఇలాంటి గ్రామసభల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించి ఆమోదయో గ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. రాబోయే రోజుల్లో అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణ రూపొందించుకోవాలని చెప్పారు. ప్రాధాన్యత ను బట్టి పనులకు ఆమోదం తెలపాలని, అమలు చేయాలని హితవు పలికారు. గంభీరం పంచాయతీని ఆదర్శంగా నిలిపేందుకు అందరూ సమష్టి కృషి చేయాలని సూచించారు. స్థానిక సర్పంచ్ చొరవ, ఎమ్మెల్యే సహకారంతో, పజల భాగస్వామ్యంతో గంభీరం ఆదర్శ పంచాయతీగా నిలుస్తుందని నేను నమ్ముతు న్నానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీ.పీ.వో శ్రీనివాసరావు, డ్వామా పీడీ, పంచాయతీ రాజ్ ఎస్.ఈ., ఈఈ, ఇతర అధికారులు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు, గంభీరం సర్పంచ్ వానపల్లి లక్ష్మి, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, వైస్ ఎంపీపీ బొట్ట ధనలక్ష్మి, ఎంపీడీవో లోవరాజు, తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## సంకడ గ్రామసభలో పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ శశిధర్ రెడ్డి!





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల నిమిత్తం చేపట్టిన ప్రత్యేక గ్రామసభలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ జాయింట్ కమిషనర్ శశిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి వీరేశలింగం పంతులు యొక్క జయంతి కార్యక్రమంలో భాగంగా గ్రామసభలో నివాళి అర్పించారు. అనంతరం సర్పంచ్ దేశగిరి నాగులమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవలసిన పనులను ప్రజల నుండి వినతులు స్వీకరించి తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతదేముడు స్పెషల్ ఆఫీసర్లుగా ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డి పాపారావు, వార్డు సభ్యులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభ ద్వారా గ్రామ అభివృద్ధికి అందరూ బాధ్యత తీసుకోవడం సంతోషదాయకం

### పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య





**స్టాఫ్ రిపోర్టర్/పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 23**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల కొరకు చేపట్టిన గ్రామసభలో అరకు పార్లమెంట్,పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య పాల్గొని గ్రామ సభ యొక్క ఉద్దేశాలను ప్రజలకు వివరించారు. కిండంగి,లగిసపల్లి, పాడేరు గ్రామ సభల్లో పాల్గొని ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా కొత్తగా ప్రవేశపెట్టిన కార్యక్రమాల ద్వారా సాధ్యమవుతుందని దీనివలన రైతులకు,ఇతర వర్గాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ గ్రామ సభ ద్వారా సిసి రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య, హార్టికల్చర్,సివికల్చర్ వంటి పనులకు నమోదు చేయించుకోవచ్చునని, ఈ పనులకు గ్రామపంచాయతీ ద్వారా తీర్మానం చేసుకొని అభివృద్ధి సాధించవచ్చునని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న విప్లవాత్మకమైన మార్పులు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని,గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నిర్వీర్యం అయిపోయిందని, అంధకారంలోనికి వెళ్ళిపోయిన దాన్ని సరి చేసే బాధ్యత పాలకులు అధికారులతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని డాక్టర్ వంపురి గంగులయ్య పిలుపునిచ్చారు. అలాగే మన గ్రామ స్వరాజ్యం దిశగా ప్రజలందరూ భాగస్వామ్యం అవుతూ ముందుకు వెళితే ప్రతి పంచాయతీ అభివృద్ధి పథంలో కచ్చితంగా ముందుకు వెళ్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రైతుల ఎవరైనా ఈ ఉపాధి హామీ ద్వారా పనులు చేయించుకోవాలంటే ఈ గ్రామ సభ ద్వారా అప్లై చేసుకోవచ్చునని రాష్ట్రమంతా ఒకేసారి గ్రామసభలు నిర్వహించటం సంతోషించదగ్గ విషయమని,రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచులు కూడా లక్ష్మి,లకే పార్వతమ్మ,కొట్టగుల్లి ఉషారాణి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిల్లంగి పద్మ, జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధిబోనుకుల దివ్యలత,పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్ కుమార్, ఐటీ టీం కోఆర్డినేటర్ సిహెచ్ అనిల్ కుమార్, బి మణికంఠ, స్థానిక జనసేన టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ ప్రణాళికలతో గ్రామాల అభివృద్ధి

## ప్రాధాన్యతలను గుర్తించి తీర్మానాలు పంపండి -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్ట్ 23**

గ్రామ పంచాయితీలే దేశానికి పట్టుగొమ్మలని, వాటి అభివృద్దే ధ్యేయంగా గ్రామ సభల పేరుతో జిల్లాలో 430 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పై ప్రజలతో తీర్మానాలు చేయిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ సభల నిర్వహణలో భాగంగా పాడేరు మండలం డోకులూరు పంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డ్రెయిన్ లేని, సిమెంట్ రోడ్డు లేని గ్రామాలను రానున్న రెండు మూడేళ్ళలో ప్రాదాన్యతల వారీగా నిర్మిస్తామని తెలిపారు. సామాజికంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించి స్వర్ణ గ్రామాలుగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో గ్రామ స్వరాజ్య స్థాపనకు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు నాణ్యవంతంగా చేయాలని, చెల్లింపులలో పారదర్శకత పాటించాలని, జవాబుదారీతనం ఉండాలని స్పష్టం చేసిన కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పని కల్పిస్తామన్నారు. డోకులూరు గ్రామంలో జల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, జల జీవన్ మిషన్ ద్వారా శివారు ఇండ్లకు కూడా నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణతో స్థానిక సమస్యలు తెలుసుకుని, ప్రదాన్యతలను గుర్తించి గ్రామ తీర్మానాలను ప0పి0చాలని, వాటిని పరిష్కరించేందుకు, ప్రత్యేక0గా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నాలుగు అంశాలపై చర్చించి గ్రామ నిర్మాణంతో గ్రామ వికాసం దిశగా అడుగులు వేయాలన్నారు. గ్రామ సమస్యలు నమోదు చేసుకొని, వూరు బాగు కోసం ప్రజలు చెయ్యి చెయ్యి కలిపి గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ గ్రామ సభలో జిల్లా పంచాయతి అధికారి టి. కొండల రావు, డివిజినల్ పంచాయతి అధికారి పిఎస్ కుమార్, డ్వామ పిడి శివయ్య, ఎంపిడిఓ సాయి నవీన్, సర్పంచ్ కే. సన్నిబాబు, వైస్ సర్పంచ్ కే. కొండమ్మ, వార్డు సభ్యులు రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి సన్నిధిలో లక్ష కుంకుమార్చన పూజలు







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 23**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామికి శ్రావణ శుక్రవారం రోజున శాస్త్రోక్తంగా తెల్లవారుజామునే సింహాద్రి నాథుడు, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన, అనంతరం గంగధార నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో అభిషేకం జరిపారు. సిరులొలికించే సింహాద్రి నాథుడు సన్నిధిలో శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి, సింహ వల్లీ తాయారు ఆలయంలో లక్ష కుంకుమార్చన పూజలు అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్ల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పలువురు భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లని దర్శించుకుని తరించారు.

## మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని.. మర్యాదపూర్వకంగా కలిసిన డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్



**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 23**

పశ్చిమ నియోజకవర్గంలో 89వ వార్డు, కొత్తపాలెం, డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నతదితరు జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి నిధులతో గిరి గ్రామాలు అభివృద్ధి

### జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు



**చింతపల్లి ఆగష్టు 23 పెన్ పవర్**

పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వంతల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ పంచాయతీ సర్పంచ్ సమితి లక్ష్మయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు హాజరయ్యారు. గ్రామపంచాయతీలు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీ పరిధిలోని గ్రామాలకు సిసి రహదారులు, త్రాగునీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా పనిచేసేందుకు ఈ గ్రామ సభలు దోహదపడతాయి. ఈ సందర్భంగా బుజ్జి బాబు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కులమత బేధాలు లేకుండా అభివృద్ధి జరగాలని లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే పంచాయతీలు బక్కిపోయాయని, పంచాయతీ నిధులను వైకాపా ప్రభుత్వం స్వాహా చేసి అభివృద్ధికి నోచుకోకుండా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పంచాయతీలే గాక మారుమూల గిరి గ్రామాలకు విద్య వైద్యం త్రాగునీటి కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని త్వరలోనే ప్రభుత్వం నిధులు వెచ్చించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ నిధులను స్వాహా చేస్తే అటువంటి అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షకురాలు కృపరాణి, టిడిపి మండల కార్యవర్గ సభ్యులు క్లస్టర్ ఇన్చార్జి వంతల భీమన్న, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ సిందేరి మల్లేశ్వరరావు, జనసేన పార్టీ మండల కమిటీ సభ్యుడు వంతల సందేశ్, కూటమి నాయకులు, తమ్మెంగుల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# గ్రామసభల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం!

### జనసేన నేత గొర్లె వీర వెంకట్!




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు23**

గ్రామ పంచాయితీల్లో నిర్వహించే గ్రామ సభల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని జనసేన నేత గొర్లె వీర వెంకట్ అన్నారు. గూడెం కొత్త వీధి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం కోసం జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభలను రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారని. ఈ గ్రామసభల్లో గుర్తించే పనులను నిర్వహించే విధంగా అధికారులు చర్యలు చేపడతారని అందువలన ప్రతి గ్రామంలో చేపట్టాల్సిన పనుల గురించి వివరాలను తప్పనిసరిగా గ్రామసభలో అందించాలని ఆయన కోరారు. గూడెం కొత్త వీధి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్ర సుభద్ర ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి హౌసింగ్ ఏఈ సూరిబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ గ్రామ సభల్లో నమోదు చేసిన కార్యక్రమాలను జాతీయ ఉపాధి హామీ పథకం కింద అమలు చేయడం జరుగుతుందని ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ పనులు అమలు చేయాలా అన్న విషయాన్ని తప్పనిసరిగా గ్రామస్తులే నేరుగా తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇటువంటి చక్కటి పథకాన్ని తప్పనిసరిగా అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే రైతులకు కూడా ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తప్పనిసరిగా ఇండ్ల నిర్మాణం చేసే లబ్ధిదారులు ఉపాధి హామీ పథకం లో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గూడెం కొత్తవీధి పంచాయతీలో అమలు చేయాల్సిన పనుల వివరాలను సేకరించి వాటిని మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే ఈ పనులను ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆయా గ్రామాలలో ప్రజలను కనుక్కొని ఏ ఏ ప్రాంతాల్లో ఏ రకమైన పనులు అమలు చేయాలి అన్న విషయంపై పూర్తి వివరాలను సేకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, జనసేన నాయకులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కొండంత అండగా.. ఎమ్మెల్యే కొండయ్య ఉండగా.. గ్రామాల అభివృద్ధి చెందటం ఖాయం

### తెలుగుదేశం పార్టీ యువ నేత బక్కా శివప్రసాద్ రెడ్డి

**చీరాల, ఆగస్టు23, పెన్ పవర్**

కొండంత అండగా, చీరాల ఎమ్మె ల్యే కొండయ్య ఉండగా., నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు అ భివృద్ధి చెందటం ఖాయమన్న ఆత్మవిశ్వాసాన్ని, తెలుగుదేశం పార్టీ యువ నేత బక్కా శివప్ర సాద్ రెడ్డి వ్యక్తం చేశారు. ము ఖ్య మంత్రి చంద్రబాబు సహ కారంతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేర కు, చీరాల ఎమ్మెల్యే మద్దులూ రి మాలకొండయ్య సారధ్యంలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ పథకం, మన పంచాయితీ – మన సాధి కారత పేరిట, చీరాల మండలం కొత్తపాలెం గ్రామ పంచాయతీ లో, గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభ ఏర్పాటు లక్ష్యాన్ని భవిష్యత్ కార్యాచరణ, గ్రామా ల అభివృద్ధి ప్రణాళికను, అధి కారులు, నాయకులు వివరించా రు. కార్యక్రమంలో కొత్తపాలెం గ్రామ కార్యదర్శి అనిల్, స్పెషల్ ఆఫీసర్ ఎం.వి.ఎన్.పవన్ కు మార్, డి.టీ.సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ యువ నేత బక్కా శివ ప్రసాద్ రెడ్డి, నంగు దినేష్ రెడ్డి, బక్కా ఉర్ల రెడ్డి, పు ల్లా శ్రీనివాస రెడ్డి, కావూరి వీరా రెడ్డి, బక్కా సతీష్ రెడ్డి, బక్కా శివకోటి రెడ్డి, ఉపాధి హామీ పథ కం ఎఫ్.ఏ జడ మన్విత, సచి వాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, తెలుగు దేశం, బిజెపి పార్టీల నాయకు లు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి భరోసా ఉపాధి హామీ పథకం

### అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 23**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి 150 రోజులు పని దినాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు తెలిపారు. శుక్రవారం స్థానిక సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపులో భాగంగా గ్రామసభను నిర్వహించారు ఈ సమావేశానికి మేజర్ సర్పంచి చిత్తూరు హారిక అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు పని కల్పించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పైనేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామంలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహించాల్సిన పనులను గుర్తించి గ్రామ సర్పంచ్ ఆమోదం తెలియజేశారు గ్రామాలలో సిమెంటు రహదారులు డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి. డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ. గ్రామపంచాయతీ కార్యదర్శి మోహన్ రావు టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి జనసేన మండల కన్వీనర్ కేతి మురళి తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మాబు రావికింది సుబ్బారత్నం మాజీ జడ్పిటిసి జంగిలి పిచ్చయ్య బిజెపి పార్టీ నాయకులు తంగిరాల శ్రీరామ్ రెడ్డి. అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు మండలంలో విజయవంతంగా ముగిసిన గ్రామసభలు

### రాష్ట్రవ్యాప్తంగా 1326 గ్రామాలలో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించే కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం

### 78 రకాల రకాల పనులను చేపట్టేందుకు ప్రభుత్వం సముఖం –వివిధ సమస్యలపై వినతులు అందజేసిన గ్రామ ప్రజలు

### భూ అభివృద్ధి పనులు, పశువుల షెడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు, సిల్వర్ మొక్కలు, మట్టి రోడ్లు, చెక్ డామ్, హార్టికల్చర్ ప్లాంటేషన్ వంటి వాటిపై గ్రామ సభలో తీర్మానం







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 23**

ముంచంగిపుట్టు మండలంలో 23 గ్రామ పంచాయతీలలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీలో సర్పంచ్ సీసా సుభాష్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మండల అభివృద్ధి శాఖ అధికారి కే కిరణ్ కుమార్ పాల్గొన్నారు. గ్రామ సభలో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు, సిల్వర్ మొక్కలు, పశువుల షెడ్డు నిర్మాణం పై తీర్మానాలు చేసినట్టు సర్పంచ్ తెలిపారు. సుజనకోట పంచాయతీలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ వెంగడ రమేష్ మాట్లాడుతూ "నేటి గ్రామ సభ పల్లెలకు ప్రగతి శోభ" వస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామాల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, గ్రామాల నుంచి మండల కేంద్రాలకు లింక్ రోడ్లు, వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు ఏర్పాటు, పంట కుంటల నిర్మాణం, ఉద్యానవన, గ్రామాలలో మౌలిక సదుపాయ కల్పనలో భాగంగా డ్రైనేజీ సీసీ రోడ్లు, పశువుల పెంపకం, షెడ్ల నిర్మాణానికి సహకారం వంటి 78 రకాల పనులను ప్రభుత్వం చేపట్టెందుకు సుముఖంగా ఉందన్నారు. అనంతరం పంచాయతీ ప్రజలనుంచి వచ్చిన వివిధ వినతులను ప్రజలనుంచి ఎన్ఆర్ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ తో కలిసి స్వీకరించారని ఆయన పేర్కొన్నారు. గ్రామ సభలో స్పెషల్ అధికారిగా డిప్యూటీ తహసిల్దార్ అప్పలస్వామి పాల్గొన్నట్టు సర్పంచ్ తెలిపారు. లక్ష్మీపురం పంచాయతీలో సర్పంచ్ కొర్ర త్రినాథ్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో నోడల్ అధికారి జబ్బర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తుందని గ్రామంలో సమస్యలు ప్రజల భాగస్వామ్యంతో గుర్తించాలని ప్రజల పిలుపునిచ్చారు. ఈ సభలో సిసి రోడ్లు డ్రైనేజీలు రచ్చబండ సిల్వర్ ఓక్ హార్టికల్చర్ ప్లాంటేషన్ వంటి వాటిపై గ్రామసభలో తీర్మానం చేస్తే ప్రభుత్వ వెబ్ సైట్ అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ గ్రామ సభను పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెద్దగూడ పంచాయతీలో సర్పంచ్ మండి బాబురావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పంచాయతీ ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతి పత్రాన్ని స్వీకరించామని, ఉపాధి హామీ నిధులతో పంచాయతీ పరిధిలో జరుగు పనులకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఏనుగు రాయి పంచాయతీలో సర్పంచ్ సిరగం నరసింగరావు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు పంచాయతీ పరిధిలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, బీటి రోడ్లు, మట్టి రోడ్లు, పశువుల షెడ్లు నిర్మాణం వంటి వాటినీ గ్రామసభ ఆమోదం ద్వారా పనులు జరుగుతాయి అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గల 23 పంచాయితీలలో ప్రతిష్టాత్మకంగా జరిగిన గ్రామసభలు విజయవంతంగా ముగిసింది. ప్రజలు వివిధ సమస్యలపై తమ అర్జీలను గ్రామసభ ప్రత్యేక అధికారులకు సమర్పించారు.

# ముస్తాబవుతున్న పోర్టు స్టేడియం

### ఆర్మీ ర్యాలీకి స్టేడియంలో ముమ్మర ఏర్పాట్లు









**విశాఖ సిటి పెన్ పవర్, ఆగస్టు 23 :**

అర్ధరాత్రి ఆగస్టు 25 వ తేదీనుంచి జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి సంబంధించి పోర్టు స్టేడియంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నా యి. రోజుకు సుమారు 500 నుంచి 800 వరకు అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్లు పనులు చేపడుతున్నారు. ఇప్పటికే డైమండ్ జూబ్లీ మైదానంలో బ్యారికేడింగ్, విద్యుత్ దీపాలు, సీ.సీ టీవీల ఏర్పాటు పనులు పూర్తి చేశారు. అభ్యర్థులు వేచి ఉండేందుకు, ఎంపిక ప్రక్రియలో రిజిస్ట్రేషన్, పత్రాల స్కీనింగ్, ఇతర అంశాల పర్యవేక్షణకు సంబంధించి కౌంటర్లు ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది ఉండేందుకు అనువుగా వసతి ఏర్పాట్లు, మైదానం వెలుపుల అభ్యర్థులు క్యూలైన్లలో వచ్చేందుకు వీలుగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ఇతర పనులను యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. పనులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు సంబంధిత మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. వివిధ విభాగాల అధికారులు దగ్గరుండి పనులను చేయిస్తున్నారు.

# ఉపాధి హామీ పనులకు రూ.4,500 కోట్లు

### పంచాయతీలకు పూర్వ వైభవం ప్రభుత్వ లక్ష్యం

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 23 :**

రాష్ట్రంలో 13,326 పంచాయతీల్లో ఏక కాలంలో గ్రామసభల నిర్వహణ చారిత్రాత్మక ఘట్టమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు అభివర్ణించారు. ఉపాధి హామీ పథకం కింద 87 రకాల పనులు చేపట్టడానికి ఎన్డీయే ప్రభుత్వం రూ.4,500 కోట్లు ఖర్చు చేస్తోంద న్నారు. ఆనందపురం మండలంలోని గంభీరం లో శుక్రవారం జరిగిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వేల కోట్ల నిధులను మళ్లించి గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రజా కంటక పాలన చేసిన వైసీపీ కి కనీసం ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయతీల ద్వారానే చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కొన్ని చోట్ల తుతూ మంత్రంగా చేస్తున్నారని, అలాంటి నిర్లక్ష్యపు ధోరణి సహించేది లేదని హెచ్చరించారు. ఐ.ఐ.ఎం. భూసేకరణ నష్ట పరిహారం గంభీరం ప్రజల అభీష్టం మేరకు నిర్ణయించామని గంటా చెప్పారు. ఆర్గానిక్ పంటలు పండిస్తున్న సమీపంలోని గ్రామానికి 8 రోజులుగా వ్యవసాయ విద్యుత్తు సరఫరా చేయడం లేదని అక్కడి రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని అధికారుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల్లో జవాబుదారీతనం కోసమే గ్రామసభల ఉద్దేశమని తెలిపారు. భీమిలి నియోజకవర్గం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గంభీరం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. పంచాయతీ వ్యవస్థను పటిష్ట పరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గంభీరం సర్పంచ్ ధనలక్ష్మి అధ్యక్షత వహించిన గ్రామ సభలో కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్ బాబు, ఎం.శారద, వి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డియే ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

### గ్రామసభలో దారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, ధారేల పంచాయితి సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి ఆధ్వర్యంలో దారేలలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగస్వామి మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మొదటి మొదటి ముఖ్య మంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి నాడు ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలని ప్రభుత్వము అదేశాలు జారి చేసిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర





వ్యాప్తంగా 23 తారీకు శుక్రవారం జరుగుతున్నాయన్నారు. దారెల పంచాయతీ గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన మండల సీడిపివో మాట్లాడుతూ పంచాయతీలో వివిధ రకాల పనులు గ్రామల్లో సీసీ రోడ్లు , డ్రైనేజీలు, బిటి రోడ్లు, మట్టి రోడ్లు , చెరువులు పూడికలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం వంటి పనులకు గ్రామ సభ ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు. ఎన్డీయే కొత్త ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతుందని, పంచాయతీ ప్రజలు వివిధ సమస్యలపై ఆర్జీలు దాఖలు చేసినట్లు సర్పంచ్ పాండు తెలిపారు. ఈ గ్రామసభలో సచివాలయం ఇంజినిరింగ్ అసిస్టెంట్ సమాల.గిరీష్ దొర, ఉపాధి హామీ టిఏ సింహాచలం, విఆర్పి రుక్మందర్, గణపతి , సచివాలయం సిబ్బంది , వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తది తరులు పాల్గోన్నారు.

# స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి స్వర్ణ గ్రామాలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ సంబంధింత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ**

చెక్ పవర్ వున్న ఏకైక నాయకుడు సర్పంచ్ అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం సర్పంచ్ లను కేవలం ఉత్సవ విగ్రహాలు గా చూసిందన్నారు. సంపద సృష్టించి అభివృద్ధి చేయటం నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు.. దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదం9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలి గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం. గ్రామ ప్రత్యేకతలకు బ్రాండ్ రావాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం. సోషల్ ఆడిట్ పకడ్బందీగా చేపడతాము 'ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నాము.. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన దేశంలో ఎన్నడూ లేనట్లుగా ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ శాఖలైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చించేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొదిలి ఎస్ ఐ ను కలసిన దేశం నాయకులు



పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 23

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వి వేమనను శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో రాష్ట్ర తెలుగుదేశం రైతు విభాగం కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, మండల దేశం కన్వీనర్ మేగడ ఓబుల్ రెడ్డి, పట్టణ శాఖ కన్వీనర్ ముల్లా కుద్దూస్, టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, వీరి శెట్టి సురేష్, ముల్లా ఖయ్యూం తదితరులు ఉన్నారు

## మాగుంటను కలసిన గునుపూడి భాస్కర్



ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 23

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మా గుంట శ్రీనివాసరెడ్డిని శుక్రవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా మా గుంటను గునుపూడి భాస్కర్ శాలువా తో సత్క రించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు మా గుంటను కలసిన వారిలో గునుపూడి భాస్కర్ తో పాటు ఆయన సతీమణి, మాజీ ఎంపీటీసీ మాధవి, భాస్కర్ సోదరుడు గునుపూడి మధుసూదన్ రావు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకంతో ప్రతి ఒక్కరికి భరోసా

**అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం**



పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 23 :

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి 150 రోజులు పని దినాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వారి పాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి తెలిపారు ల పాలెం మండలం యేట్రవారి పాలెం గ్రామ సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపులో భాగంగా గ్రామసభను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు పని కల్పించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పైనేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామంలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహించాల్సిన పనులను గుర్తించి గ్రామ సర్పంచ్ ఆమోదం తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### బండలాగుడు పోటీలను ప్రారంభించిన

# గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి**

**ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాలి**



గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 23

గిద్దలూరు మండలం, కొంగలవీడు గ్రామంలో శ్రీశ్రీ వినాయక గంగమ్మ పోతురాజు స్వామి వార్ల ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ కిషోర్ ని పూలమాల శాలువా వేసి సన్మానించారు ఈసందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు గిత్తలను మనం కాపాడుకోవాలని అట్లే మన సంస్కృతి 'సాంప్రదాయాలను కాపాకోవాల్సి ఉందన్నారు గ్రామ దేవతల ఆరాధన గ్రామానికి ఎంతో మేలని ఆయన పేర్కొన్నారు ప్రతిగ్రామంలో గ్రామ దేవతలు ఉంటారని వారిని ఆరాధించడం మన సంప్రదాయమన్నారు ఎడ్ల పందేలు ఎంతో ఉత్సహాన్ని ఇస్తా యన్నారు అయితే ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రభుత్వ కృషి ఎంతో ప్రశంసనీయం

### కుంచేపల్లి సర్పంచ్ కాంతమ్మ స్పష్టం





పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 23

గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయమని కుంచేపల్లి గ్రామ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ అన్నారు శుక్రవారం నాడు గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనుల గురించి చర్చించేందుకు గ్రామసభ నిర్వహించారు సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ కాంతమ్మ మాట్లాడుతూ పల్లె సీమలు పచ్చగా ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని చెప్పారు అందువల్లనే రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని సర్పంచ్ కాంతమ్మ చెప్పారు గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె చెప్పారు గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని అందరూ గమనించాలన్నారు అనంతరం గ్రామాభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల గురించి చర్చించి అవసరమైన నిర్ణయాలను తీసుకున్నారు ఈ సమావేశంలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బందితోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు

# 153వ జయంతి వేడుకలు





గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 23:

మండల కేంద్రమైన గుడ్లూరులోని వివిధ కార్యాలయాల్లో స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎఙ్టన గ్రంధాలయంలో గ్రంధపాలకులు ఎల్.ప్రభాకర్ రెడ్డి, రెవిన్యూ కార్యాలయంలో డెప్యూటీ తహశీల్దార్ రాపూరి వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సంధర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఆంధ్రకేసరి దేశానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకు తెలియజేసి, అదే స్ఫూర్తితో యువకులు ఆయన బాటలో కొనసాగాలని గ్రంథపాలకులు విద్యార్థులకు, పాఠకులకు సూచించారు. డీటీ ఆర్.వీ.ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిన ప్రకాశం పంతులు ఎంతో కష్టపడి బారిష్టర్ చదివి స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. ఆయన నిస్వార్థ కర్తవ్య దీక్ష యువతరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఘన స్వాగతం పలికిన అంజూరు చక్రధర్



పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగస్ట్ 23

ఉమ్మడి కడప జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం మైసూరావారిపల్లి గ్రామంలో జరిగే గ్రామ సభలో పాల్గొని గ్రామపంచాయతి లకు దిశానిర్దేశం చేయడానికి శుక్రవారం విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ గారు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికిన వినుత కోట దంపతులు



పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగస్ట్,23

ఉమ్మడి కడప జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరావారిపల్లి గ్రామంలో జరిగే గ్రామ సభలో పాల్గొని దిశానిర్దేశం చేయడానికి శుక్రవారం విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు జనసేన పార్టీ శ్రీ కాళహస్తి ఇంచార్జ వినుత కోట దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది.అనంతరం గ్రామ సభలో పాల్గొన్నడానికి పవన్ కళ్యాణ్ తో వెళ్లడం జరిగింది.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 23

అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని నిరుపేద మహిళకు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ హాబీబ్ ,షేక్ బహదూర్ బాష ,షేక్ ఇబ్రహీం,ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు,షేక్ జిలాని, హైదరాబాద్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో 200 రోజులు పని కల్పించాలని డిమాండ్



గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 23

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం గుడ్లూరు మండల కమిటీ మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్థానిక పంచాయితీ కార్యాలయంలో గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వారు నిర్వహించిన గ్రామసభలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏపీఓ అబ్దుల్లాకు తమ వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధిహామీ పనిదినాలు 100 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, పెండింగులో ఉన్న నాలుగు వారాల బిల్లులు వెంటనే చెల్లించాలని, పని ప్రదేశంలో మంచినీళ్లు, మెడికల్ కిట్లు, పలుగు పారా, సరఫరా చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రంలో పేర్కొన్నారు. అర్జీ సమర్పించిన వారిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దామా కృష్ణయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, కొనిదన మాలకొండయ్య, కందుల సుబ్బయ్య, బెజవాడ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.